News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :229 | ఖమ్మం | సోమవారం సెప్టెంబర్ 29, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad


## పవన్ కల్యాణ్ న్ని పరామర్శించిన చంద్రబాబు



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నారు. ఈ నేపథ్యం లో ఆయనను సీఎం చంద్రబాబు పరామర్శించారు. హైదరాబాద్ లోని పవన్ నివాసానికి చంద్రబాబు చేరుకున్నారు. ఆయనతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. ఐదు రోజులుగా పవన్ కల్యాణ్ తీవ్ర జ్వరంతో బాధపడుతున్నట్లు

వివరాలు 2లో..

## మావోయిస్టులు ఆయుధాలు వదిలేసి వస్తే రెడ్ కార్పెట్‌తో స్వాగతం పలుకుతాం



- లొంగిపోయేందుకు వచ్చే మావోయిస్టులపై ఒక్క బుల్లెట్ కూడా ప్రయోగించబోమన్న అమిత్ షా
- నక్సల్ రహిత భారత్ సదస్సులో అమిత్ షా కీలక వ్యాఖ్యలు
- వామపక్షాలపై ఘాటు వ్యాఖ్యలు

వివరాలు 2లో..



## కరెంట్ ఛార్జీలు మరింత తగ్గిస్తాం

అమరావతి, సెప్టెంబర్ 28: రానున్న రోజుల్లో మరింతగా విద్యుత్ చార్జీలను తగ్గిస్తామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. విద్యుత్ చార్జీలు పెంచకుండా వీలైతే తగ్గిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని 15 నెలల్లో నిలబెట్టుకున్నామన్నారు. ఆదివారం అమరావతిలో మంత్రి గొట్టిపాటి రవికుమార్

వివరాలు 2లో..

- చంద్రబాబు, వైఎస్ఆర్ భావితరాల కోసం ఆలోచించారు: సీఎం రేవంత్ రెడ్డి
- పదేళ్లలో న్యూయార్క్‌ను మరిపించే నగరం నిర్మిస్తానని సీఎం రేవంత్ రెడ్డి ధీమా
- రంగారెడ్డి జిల్లాలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయానికి శంకుస్థాపన
- ప్రాజెక్ట్‌పై వస్తున్న విమర్శలను ఖండించిన ముఖ్యమంత్రి
- ఇది తన వ్యక్తిగత ఆస్తుల కోసం కాదని, భవిష్యత్ తరాల కోసమేనని స్పష్టీకరణ



## పదేళ్లు సమయం ఇవ్వండి..



### న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా: సీఎం రేవంత్‌రెడ్డి



“ఎప్పుడూ న్యూయార్క్ బాగుంది.. టోక్యో, సింగపూర్ నగరాలు బాగున్నాయ్... దుబాయ్ చాలా బాగుంది అనుకోవడమేనా... 70 ఏళ్లుగా అలాంటి నగరాలుండాలని కలలు కంటున్నాం.. ఇప్పుడు మన చరిత్రను మనమే రాసుకుందాం... ప్రపంచానికే తలమానికంగా భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తాం. పదేళ్ల అధికారంలో ఉండేలా అవకాశం ఇవ్వండి. వచ్చే పదేళ్లలో విశ్వవ్యాప్తంగా పేరొందిన ఫార్చ్యూన్ 500 సంస్థలు ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా కార్యాచరణ రూపొందిస్తాం. 436 ఏళ్ల క్రితం కులీ కుతుబ్‌షా

వివరాలు 2లో..

## చెరువులను చెరబడితే తాట తీస్తాం



- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- హైడ్రాకు జైకొట్టిన భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్
- తక్కువ ధర అంటూ తటాకాల స్థలాలను కొని పేదలు మోసపోవద్దు: సీఎం రేవంత్‌రెడ్డి
- అంబర్‌పేట బతుకమ్మకుంట పునఃప్రారంభం
- 39 ఎస్టీపీల నిర్మాణానికి శంకుస్థాపన

రాష్ట్రంలో చెరువులను ఎవరు చెరబట్టినా తాట తీస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగానే భావితరాల కోసం, ప్రభుత్వ ఆస్తుల సంరక్షణ కోసం హైడ్రాను ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకున్నానని ఆయన గుర్తు చేశారు. విమర్శలు, ఆరోపణలను ఎదుర్కొని పని చేయడం

వివరాలు 2లో..




## లడఖ్ ప్రజలు, సంస్కృతి పై బిజెపి, ఆర్ఎస్ఎస్ దాడి

న్యూ ఢిల్లీ : లడఖ్ ప్రజలు, వారి సంస్కృతి, సాంప్రదాయాల పై బిజెపి, ఆర్ఎస్ఎస్ దాడి చేస్తున్నాయని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదివారం పేర్కొన్నారు. లడఖ్‌ను ఆరవ షెడ్యూల్ కింద చేర్చాలని డిమాండ్ చేశారు. లడఖ్ ప్రజలు తమ గొంతుకను వినిపించాలని భావించారు. బదులుగా బిజెపి నలుగురు యువకులను చంపి, సోనమ్ వాంగ్ చుక్ ను జైలులో పెట్టింది. హత్యను ఆపండి, హింసను ఆపండి, బెదిరింపులను ఆపండి అని ఎక్స్‌లో పేర్కొన్నారు. లడఖ్‌కు ఒక గొంతుక ఇవ్వాలని, ఆరవ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. లెహ్‌లో వరుసగా ఐదవరోజు కర్ఫ్యూ కొనసాగుతోంది.

వివరాలు 2లో..



## ప్రపంచ రికార్డుకు ‘బతుకమ్మ’ సిద్ధం

ఒకేసారి పది వేల మందితో బతుకమ్మ ఆడించి గిన్నిస్ రికార్డుల్లో స్థానం దక్కించుకోవడమే లక్ష్యంగా సోమవారం నిర్వహించనున్న కార్యక్రమానికి సరూర్‌నగర్ మున్సిపల్ స్టేడియం ముస్తాబైంది. మైదానంలో 66.5 అడుగుల ఎత్తయిన బతుకమ్మను అధికారులు ఏర్పాటు చేశారు. పర్యాటకశాఖ ఎండీ వల్లూరి క్రాంతి, రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ పంకజ, ఇతర ఉన్నతాధికారులు ఆదివారం ఇండోర్ స్టేడియంలో జరిగిన శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. పది వేల మంది మహిళలు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ, పాటలు పాడుతుండగా గిన్నిస్ బుక్ ప్రతినిధులు వివరాలను నమోదు చేసుకుని ఫలితాన్ని ప్రకటిస్తారని జీహెచ్ఎంసీ తెలిపింది.

## జూబ్లీహిల్స్‌లో కేటీఆర్ కొత్త అస్త్రం.. ఇంటింటికీ ‘కాంగ్రెస్ బాకీ కార్డులు’ పంపిణీ

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ వినూత్న ప్రచారం
- కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులకు బదులుగా ‘బాకీ కార్డులు’ పంపిణీ
- ఇంటింటికీ తిరిగి కార్డులు పంచుతున్న కేటీఆర్
- నెరవేర్చని హామీలతో ప్రజలకు కాంగ్రెస్ బాకీపడిందని విమర్శ
- ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపు
- ప్రభుత్వ పాలనపై తీవ్ర స్థాయిలో ఫైర్



జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో అధికా ర కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బీఆర్ఎస్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పంపిణీ చేసిన ‘గ్యారెంటీ కార్డుల’కు బదులుగా.. ఇప్పుడు బీఆర్ఎస్ ‘కాంగ్రెస్ బాకీ కార్డులు’ పేరుతో ప్రజల్లోకి వెళుతోంది. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం స్వయంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి,

వివరాలు 2లో..


## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఈసీ సన్నాహాలు.. రంగంలోకి కేంద్ర పరిశీలకులు

- మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీహిల్స్‌కు అనివార్యమైన ఉప ఎన్నిక
- ఏర్పాట్లపై దృష్టి సారించిన కేంద్ర ఎన్నికల సంఘం
- స్వేచ్ఛాయుత ఎన్నికల కోసం కేంద్ర పరిశీలకుల నియామకం
- దేశవ్యాప్తంగా పలు ఉప ఎన్నికలకు 470 మంది అధికారులు
- అభ్యర్థుల ఖర్చుపై ప్రత్యేకంగా నిఘా పెట్టనున్న పరిశీలకులు

తెలంగాణలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) సన్నాహాలు ప్రారంభించింది.




## కరూర్ విషాదంలో మృతులకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన టీవీకే అధినేత విజయ్..



చెన్నయ్: తమిళ సినీ నటుడు, తమిళ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ శనివారం కరూర్‌లో రోడ్ షో నిర్వహించారు. అయితే, ఈ రోడ్ షో లో ఊహించని ఘటన జరిగింది. ఈ ఘటనలో 39 కి పైగా మృతి చెందగా వంద మంది కి పైగా గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని తెలుస్తోంది. క్షతగాత్రులకు తమిళనాడు ఆస్పత్రిలో వైద్యం అందిస్తున్నారు. పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.

వివరాలు 2లో..

## దసరాకు పల్లెబాట పట్టిన జనం..

### కిక్కిరిసిన ఎంజీబీఎస్, జేబీఎస్



దసరా సెలవులు ముందుగానే వచ్చినా.. పండుగ కోలాహలం ఇప్పుడిప్పుడే మొదలవుతోంది. వీకెండ్ కావడం, మరో రొండు మూడు రోజుల్లో పండుగ ఉండటంతో హైదరాబాద్ నుంచి ప్రజలు స్వగ్రామాలకు బాట పట్టారు. కనీసం వారం రోజులు సెలవులు ఉండేలా చూసుకుని.. పిల్లా జల్లా సొంత గడ్డకు పయనమయ్యారు. దీంతో ఆదివారం (సెప్టెంబర్ 28) హైదరాబాద్ లోని ముఖ్యమైన బస్టాండ్లు జనాలతో కిక్కిరిసిపోయాయి.

వివరాలు 2లో..

## కరూర్ విషాదంలో మృతులకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన టీవీకే అధినేత విజయ్..

మొదటి పేజీ తరువాయి

అయితే, తొక్కిసలాట మృతుల కుటుంబాలకు టీవీకే అధినేత విజయ్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున పరిహారం ప్రకటిస్తున్నట్లు తెలిపారు. క్షతగాత్రులకు రూ.2 లక్షల చొప్పున పరిహారం అంజేస్తున్నామని వివరించారు. బాధితులకు అండగా ఉంటామని టీవీకే అధినేత విజయ్ పేర్కొన్నారు.

## లడఖ్ ప్రజలు, సంస్కృతి పై బిజెపి, ఆర్ఎస్ఎస్ దాడి

మొదటి పేజీ తరువాయి

ఆంక్షల సడలింపు పై నిర్ణయం తీసుకునేందుకు గవర్నర్ కవిందర్ గుప్తా భద్రతా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించినట్లు సంబంధిత వర్గాలు ఆదివారం ప్రకటించాయి. పగటిపూట ఆంక్షలను సడలించే అవకాశం ఉందని ఆ వర్గాలు తెలిపాయి. శనివారం లెహ్ పట్టణంలో మొదటిసారి దశలవారీగా నాలుగు గంటలపాటు ఆంక్షలను సడలించారు. పట్టణంలో మొబైల్ ఇంటర్నెట్ సేవలు నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. కర్ఫ్యూ విధించిన ప్రాంతాల్లో పోలీసులు, సిఆర్‌పిఎఫ్, ఐటిబిపి సిబ్బందిని మోహరించినట్లు సమాచారం.

## మావోయిస్టులు ఆయుధాలు వదిలేసి వస్తే రెడ్ కార్పెట్‌తో స్వాగతం పలుకుతాం: అమిత్ షా

దేశంలో నక్సలిజం శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగులు పడుతున్న వేళ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. మావోయిస్టుల కాల్పుల విరమణ ప్రతిపాదనను తిరస్కరించిన ఆయన, వారు ఆయుధాలు వదిలి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామని తెలిపారు. ఈ క్రమంలో భద్రతా దళాల నుంచి ఒక్క బుల్లెట్ కూడా ప్రయోగించబోమని అమిత్ షా హామీ ఇచ్చారు.'నక్సల్ రహిత భారత్'పై ఢిల్లీలో నిర్వహించిన సదస్సు ముగింపు సమావేశంలో అమిత్ షా మాట్లాడారు. ఇటీవల మావోయిస్టుల నుంచి వచ్చిన లేఖపై స్పందిస్తూ, "ఇప్పటివరకు జరిగినది పొరపాటేనని వారు పేర్కొనడం గమనార్హం. కాల్పుల విరమణ ప్రకటించాలని, లొంగిపోవాలనుకుంటున్నామని వారు సూచించారు. కానీ లొంగిపోవాలనుకుంటే విరమణ అవసరం లేదు. ఆయుధాలు వదిలి ముందుకు రండి. స్వాగతించేందుకు సిద్ధంగా ఉన్నాం" అని పేర్కొన్నారు.

**"ఒక్క బుల్లెట్ కూడా పేలదు" %-% హామీ**

మావోయిస్టులు చట్టబద్ధంగా జీవితాన్ని కొనసాగించాలనుకుంటే, కేంద్రం వారి పునరావాసానికి, పునర్నిర్మాణానికి పూర్తి సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. అభివృద్ధి లేకపోవడమే హింసకు కారణమన్న వాదనలను తోసిపుచ్చారు. "మావోయిస్టు హింస వల్లే అనేక ప్రాంతాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయి" అని విమర్శించారు.

**వామపక్షాలపై ఘాటు వ్యాఖ్యలు**

మావోయిస్టుల హింసపై మౌనం వహిస్తూ, వారిని సిద్ధాంతపరంగా మద్దతిస్తున్న వామపక్షాలను అమిత్ షా ప్రశ్నించారు. "ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ ప్రారంభించినప్పుడు మానవ హక్కుల పేరు చెప్పి విమర్శలు చేసేవారు, గిరిజన బాధితుల కోసం ఆగిపోయిన అభివృద్ధిని ఆ పార్టీలు ఎందుకు అడగడం లేదు ?" అని ప్రశ్నించారు.

**2026 మార్చి 31లోపు నక్సలిజం నిర్మూలన లక్ష్యం**

నక్సలిజంపై కేంద్రం చేస్తున్న చర్యలు చివరి దశలో ఉన్నాయని, వచ్చే ఏడాది మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా తుదముట్టిస్తామని అమిత్ షా పునరుద్ఘాటించారు

## జూబ్లీహిల్స్‌లో కేటీఆర్ కొత్త అస్త్రం.. ఇంటింటికీ 'కాంగ్రెస్ బాకీ కార్డులు' పంపిణీ

- మొదటి పేజి తరువాయి

ఇంటింటికీ తిరిగి ఈ కార్డులను పంపిణీ చేశారు.
జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట, సమతా కాలనీలలో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఇతర నేతలతో కలిసి కేటీఆర్ విస్తృతంగా పర్యటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మోసపూరిత హామీలను గుర్తుచేసేందుకే ఈ ప్రచారం చేపట్టామని కేటీఆర్ తెలిపారు. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన ప్రజలను కోరారు.
ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వంద రోజుల్లో నెరవేరుస్తామన్న హామీలను 700 రోజులు గడిచినా కాంగ్రెస్ పట్టించుకోలేదని తీవ్రంగా విమర్శించారు. "మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామన్న పథకం కింద ప్రతి మహిళకు ప్రభుత్వం రూ. 55,000 బాకీ పడింది. అలాగే, వృద్ధులకు రూ. 4,000 పింఛను పథకం కింద ఒక్కొక్కరికి రూ. 44,000 అప్పు ఉంది. ఈ అప్పులన్నింటినీ గుర్తు చేయడానికే ఈ బాకీ కార్డుల ఉద్యమం" అని వివరించారు.పర్యటనలో భాగంగా స్థానికులు తమ సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకొచ్చారని బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పారిశుద్ధ్యం లోపించిందని, చెత్త పేరుకుపోతోందని, మురుగునీరు నిలిచిపోతోందని, కరెంట్ కోతల వల్ల ఇన్వర్టర్లు కొనుక్కోవాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేసినట్లు పేర్కొన్నాయి. వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని కేటీఆర్ హామీ ఇచ్చారు.అనంతరం మీడియాతో మాట్లాడిన కేటీఆర్, కాంగ్రెస్ పాలన తీరుపై విరుచుకుపడ్డారు. "ప్రస్తుత నగరం వరదల్లో మునిగిపోతుంటే, ప్రజలు దోమలతో బాధపడుతుంటే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఫ్యూచర్ సిటీ' పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు" అని ఆయన ఎద్దేవా చేశారు. నిధుల కొరతపై మహబూబ్‌నగర్, ఎల్లారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేలే స్వయంగా ఆందోళన వ్యక్తం చేయడమే వారి పాలనకు నిదర్శనమని అన్నారు. దివంగత మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అర్ధాంగి సునీతను ఆశీర్వదించి గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.

## దసరాకు పల్లెబాట పట్టిన జనం..

- మొదటి పేజి తరువాయి

ముఖ్యంగా ఎంజీబీఎస్, జేబీఎస్ బస్టాంట్లు ప్రయాణికులతో నిండిపోయాయి. గత రెండు మూడు రోజులుగా భారీ వర్షాలతో %వీ+దీా% బస్టాండు భారీ వరదతో మూసివేసిన విషయం తెలిసిందే. మూసీ వరదలు తగ్గడంతో ఆదివారం ఉదయంలోపే బురద మొత్తాన్ని శుభ్రం చేశారు. దీంతో బస్టాండు నుంచి బస్సు సేవలు ప్రారంభించడంతో ప్రయాణికులతో మళ్లీ ఎంజీబీఎస్ కళకళలాడుతోంది. దసరా సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల కోసం స్పెషల్ బస్సులు నడిపిస్తోంది ఆర్టీసీ. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాలకు బస్సులు నడిపిస్తున్నారు. ఎంజీబీఎస్ వరకు కొందరు మెట్రోలో చేరుకుంటుండగా.. కొందరు ఆర్టీసీ బస్సుల్లో చేరుకుంటున్నారు. మహబూబ్ నగర్, జడ్చర్ల, అలంపూర్, గద్వాల, కొల్లాపూర్, శ్రీశైలం, కల్వకుర్తి, రంగారెడ్డి, వికారాబాద్, పరిగి, కొడంగల్ తదితర ప్రాంతాల ప్రాయాణికులు పెద్ద ఎత్తున చేరుకుంటుండటంతో బస్టాండు పూర్తిగా రద్దీగా మారిపోయింది.ఇటు జేబీఎస్ బస్టాండు కూడా ప్రయాణీకుల రద్దీతో కిక్కిరిపోతోంది. పండుగకు జనాలు ఊరిబాట పట్టడంతో జూబ్లీబస్ స్టేషన్ కు వేల సంఖ్యలో ప్రయాణికులు చేరుకుంటున్నారు. మెదక్, సిద్దిపేట, కరీంనగర్, నిజామాబాద్, యాదాద్రి భువనగిరి వెళ్లే ప్రయాణికులతో కిక్కిరిసి పోయింది. తదితర ప్రాంతాల ప్రజలు జేబీఎస్ కు నగర వాసులు గ్రామాలకు వెళ్తుండటంతో సికింద్రాబాద్, జేబీఎస్, బేగంపేట రూట్లలో ట్రాఫిక్ జాం కాకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. ఇటు ఎల్బీ నగర్ బస్టాంటు కూడా ప్రయాణీకులతో రద్దీగా మారింది. విజయవాడ హైవే రూట్లలో వెళ్లే ప్రయాణికులు.. నల్గొండ, సూర్యాపేట, మిర్యాలగూడ, ఖమ్మం తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు పెద్ద ఎత్తున ఎల్బీ నగర్ బస్టాండుకు చేరుకుంటుండటంతో బస్టాండు రద్దీగా మారింది.

# కరెంట్ ఛార్జీలు మరింత తగ్గిస్తాం

మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ గతంలో జగన్ పెంచిన ట్రూ అప్ ఛార్జీలను ట్రూ డౌన్ చేసే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రస్తుతం యూనిట్‌కు 13 పైసలు చొప్పున తగ్గించిన ఛార్జీలే కాకుండా భవిష్యత్తులో మరింతగా తగ్గించే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈ ఏడాది నవంబర్ నుంచి యూనిట్‌కు 13 పైసలు మేర విద్యుత్ ఛార్జీలు తగ్గనున్నాయని ఆయన వివరించారు. ప్రొవిజనల్ కలెక్షన్ పేరిట 2023 - 24లో యూనిట్ 40 పైసలు ధరను జగన్ ప్రభుత్వం ఫిక్స్ చేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దీనిని 13 పైసలకు కూటమి ప్రభుత్వం తగ్గించిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం సరైన ప్రణాళికలు లేకుండా షార్ట్ టర్మ్ పవర్ కొనుగోళ్లతో ప్రజలపై భారం మోపిందని విమర్శించారు.17 శాతం ఉన్న షార్ట్ టర్మ్ పవర్ కొనుగోళ్లను కూటమి ప్రభుత్వం 6.8 శాతానికి తెచ్చిందన్నారు. స్వాపింగ్ విధానం ద్వారా పంజాబ్, హర్యానా రాష్ట్రాలతో విద్యుత్ ఇచ్చి పుచ్చుకునే దిశగా పని చేస్తున్నామన్నారు. ఏఐ, ఐటీ పరిజ్ఞానం ద్వారా వాతావరణ పరిస్థితులు అధ్యయనం చేస్తూ విద్యుత్ డిమాండ్ అంచనా వేయగలుగుతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థను ఆదాయ వనరుగా మాత్రమే చూసిందని చెప్పారు. విద్యుత్ రంగం పై సీఎం చంద్రబాబుకు అపార అనుభవం ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కారణంగా విద్యుత్ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఆదాయం సమకూరుస్తున్నారన్నారు. 2014లో లోటు విద్యుత్‌తో ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ ప్రయాణం 2019 నాటికి మిగులు విద్యుత్ సాధించిందని.. కానీ 2019లో అధికారం లోకి వచ్చిన వైసీపీ డిమాండ్ అవసరాలకు తగ్గట్టుగా విద్యుత్ అవసరాలు తీర్చలేక మళ్లీ లోటు విద్యుత్ అందించిందని విమర్శించారు. 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల మీద నేరుగా రూ. 18 వేల కోట్లు ట్రూ అప్ ఛార్జీలు భారం మోపారంటూ వైసీపీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో రూ. లక్షా 25 వేల కోట్ల మేర జగన్ విద్యుత్ వ్యవస్థకు నష్టం కలిగించారని వివరించారు. జగన్ పీపీఏ రద్దు చేయటం వల్ల ఉత్పత్తయిన విద్యుత్‌ను వాడుకో లేక పోయామన్నారు. అంతర్జాతీయ సమాజంలో తలదించుకోవటంతో రూ. 9 వేల కోట్లు పెనాల్టీగా కట్టాల్సి వచ్చిందని పేర్కొన్నారు. విద్యుత్ వ్యవస్థను అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత వైఎస్ జగన్‌దేనని ఈ సందర్భంగా గొట్టిపాటి రవికుమార్ కుండ బద్దలు కొట్టారు. 15 నెలలుగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి అనతికాలంలో విద్యుత్ వ్యవస్థను కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టిందన్నారు. పీఎం సూర్యఘర్, కుసుమ్, బ్యాటరీ స్టోరేజ్ విధానం, డిమాండ్‌కు తగ్గట్టు ఉత్పత్తి పెంచుతూ తీసుకొచ్చిన సంస్కరణలతో ఛార్జీలు తగ్గించగలిగామని వివరించారు. ప్రతీ ఏటా 5 శాతం మేర పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి తగ్గట్టుగా ఉత్పత్తి పైనా దృష్టి సారిస్తున్నామన్నారు. బ్యాటరీ స్టోరేజీ విధానంతో పాటు, స్వాపింగ్ విధానం వంటి వినూత్న విధానాలతో ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను తక్కువ ఖర్చుకే ఇస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వివరించారు.

# పదేళ్లు సమయం ఇవ్వండి..

- మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ నగరానికి పునాదిరాయి వేస్తే మనం మన భవిష్యత్ తరాల కోసం ఫ్యూచర్ సిటీని నిర్మించుకుందాం" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ సమీపంలోని కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో ఫ్యూచర్ సిటీ కార్యాలయం, రతన్‌టాటా గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రహదారి-1లకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌లతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు.బుల్లెట్ రైళ్లు, అద్భుతమైన అనుసంధాన రహదారులు"భావి నగరంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సకల సౌకర్యాలుంటాయి. స్వచ్ఛమైన నీరు, నిరంతర విద్యుత్ సరఫరా, మెట్రో నగరాలను అనుసంధానించే అద్భుతమైన రహదారులు వస్తున్నాయ్. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా చెన్నైకి బుల్లెట్‌రైలు, శంషాబాద్ నుంచి బెంగళూరుకు బుల్లెట్ రైలు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఇక్కడి నుంచి అమరావతికి నేరుగా ప్రత్యేకంగా రహదారి అందుబాటులోకి రానుంది. దక్షిణ భారత దేశంలో ఓడరేవు లేని రాష్ట్రం తెలంగాణ. భవిష్యత్తులో ఫ్యూచర్ సిటీ సమీపంలో డ్రైపోర్టును ఏర్పాటు చేయనున్నాం. ఇందుకోసం ఇక్కడి నుంచి మచిలీపట్నం వరకూ 12 వరుసల రహదారిని నిర్మిస్తున్నాం. ఫ్యూచర్ సిటీలో భూగర్భ కేబుళ్ల ద్వారా విద్యుత్ సరఫరా చేయనున్నాం. డిసెంబరులో నైపుణ్యాల విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించనున్నాం. ఇకపై ఫ్యూచర్ సిటీ కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు నేను, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు ఇక్కడికి వస్తాం. అభివృద్ధిలో భాగస్వాములయ్యే సంస్థల ప్రతినిధులను ఇక్కడికే రప్పిస్తాం.

**పాలకుల దూరదృష్టితోనే హైదరాబాద్ అభివృద్ధి**

హైదరాబాద్ నగరానికి 436 ఏళ్ల క్రితం కులీకుతుబ్‌షా పునాది రాయి వేసినప్పుడు చెరువులు, నదుల్లో చేపల్లా నా నగరంలో ప్రజలుండాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం 226 ఏళ్ల క్రితం నిజాం నవాబు సికింద్రాబాద్ నగరాన్ని నిర్మించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను పాలించిన ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, వైఎస్ రాజశేఖరరెడ్డిల దూరదృష్టి కారణంగా హైటెక్‌సిటీ, బాహ్య వలయ రహదారి, అంతర్జాతీయ విమానాశ్రయాలు వచ్చాయి. దీంతో మనం ఫార్మా, ఐటీ రంగాల్లో వేగంగా ఎదుగుతున్నాం. సిలికాన్ వ్యాలీలో మనదైన ముద్రవేసి ప్రపంచంతో పోటీ పడుతున్నాం. భారత్ ఫ్యూచర్ సిటీ సాకారమైతే ఇక్కడున్న వారంతా మేం గొప్ప నగరంలో ఉంటున్నామని గర్వంగా భావిస్తారు. ఇంతేకాదు.. న్యూయార్క్, టోక్యోలలో ఉంటున్నవారు ఫ్యూచర్ సిటీలో ఇల్లు కట్టుకుంటామని అంటారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో 85 ఫార్చ్యూన్ కంపెనీల కార్యకలాపాలున్నాయి. భవిష్యత్తులో 500 సంస్థల కార్యకలాపాలు కొనసాగే వాతావరణం సృష్టిస్తాం.

మీర్‌ఖాన్‌పేటలో ఫ్యూచర్ సిటీ, గ్రీన్‌ఫీల్డ్ రహదారి-1ల శంకుస్థాపన శిలాఫలకాల వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. చిత్రంలో వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్‌కుమార్, మల్‌రెడ్డి రంగారెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, శ్రీధర్‌బాబు, నిర్మలా జగ్గారెడ్డి, కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, బొగ్గారపు దయానంద్ తదితరులు

**తొందరపడి కోర్టులకెళ్లకండి**

ఫ్యూచర్ సిటీ నిర్మాణం కోసం భూములిచ్చిన వారిలో కొందరికి అన్యాయం జరిగిందంటున్నారు. వారికి న్యాయం చేస్తాం. తొందరపడి కోర్టులకు వెళ్లకండి. మీకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. టీజీఐఐసీ ఎండీ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ మీ సమస్యలు పరిష్కరిస్తారు" అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

**ప్రణాళికాబద్ధంగా నిర్మాణం: శ్రీధర్‌బాబు**

"కొత్త యుగానికి బాటలు వేసేందుకు అత్యంత ప్రణాళికాబద్ధంగా ఫ్యూచర్ సిటీని ఆవిష్కరించనున్నాం. చండీగఢ్ కంటే పదిరెట్లు బాగుండేలా నిర్మాణాలను చేపట్టనున్నాం. అన్ని వర్గాలకు ఈ భావి నగరం అనుకూలంగా ఉండనుంది. నైపుణ్య విశ్వవిద్యాలయం, స్పోర్ట్స్ సిటీ, పరిశ్రమలు, ఐటీ జోన్, స్వచ్ఛమైన నీరు, కాలుష్యరహిత ప్రాంతాలు ఇందులోని ప్రత్యేకతలు" అని మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, బి.దయానంద్, రహదారుల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ మల్‌రెడ్డి రామిరెడ్డి, టీజీఐఐసీ ఛైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, కాంగ్రెస్ నేతలు తీగల కృష్ణారెడ్డి, కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, పారిజాత నరసింహారెడ్డి పలువురు ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులను చెరబడితే తాట తీస్తాం

- మొదటి పేజి తరువాయి

వల్లే 35 ఏళ్ల క్రితం కనుమరుగైన బతుకమ్మకుంటను మళ్లీ బతికించుకున్నామని తెలిపారు. నగరవ్యాప్తంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మొదటి దశలో చేపట్టిన ఆరు చెరువుల పునరుద్ధరణ కార్యక్రమంలో బతుకమ్మకుంట ప్రధానమైనది. ఐదు ఎకరాల విస్తీర్ణంలో తీర్చిదిద్దిన ఈ తటాకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం పునః ప్రారంభించారు. స్థానిక నేతలతో కలిసి గంగమ్మకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 'హైడ్రా' పాటను ఆవిష్కరించి అక్కడే ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. అంతకుముందు స్థానిక భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ రాజకీయాలకు అతీతంగా మాట్లాడుతున్నానంటూ.. సీఎం చేపట్టిన కార్యక్రమాన్ని ప్రశంసించారు. హైడ్రా వల్ల హైదరాబాద్‌కు మేలు జరుగుతోందని కితాబిచ్చారు. 'నా నియోజకవర్గం పరిధిలో మూసీ నది అభివృద్ధికి సహకరిస్తా. ఇళ్లు కోల్పోయే పేదలకు స్థానిక పోలీసు భూముల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. ఆ భూమిలోనే నియోజకవర్గానికి అవసరమైన అన్ని కార్యాలయాలను నిర్మించండి' అని కోరగా సీఎం అందుకు సరే అన్నారు. వెంటనే సర్వే చేపట్టి.. నియోజకవర్గం అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలని ఆయన యంత్రాంగాన్ని ఆదేశించారు. డిసెంబరు 9 నాటికి అవసరమైన నిధులు, అనుమతులు మంజూరు చేస్తానని చెప్పారు.

**హైదరాబాద్‌ను ప్రపంచస్థాయిలో నిలబెడదాం**

మూసీకి ఇరువైపులా ఉన్న ఎమ్మెల్యేలు ముందుకు రావాలని, మూసీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుకుని హైదరాబాద్‌ను ప్రపంచస్థాయిలో అభివృద్ధి చేద్దామని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే కోరినట్లు బతుకమ్మకుంటకు సీనియర్ కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు పేరు పెడతామన్నారు. పేదలు జాగ్రత్తగా ఉండాలని, తక్కువ ధర అంటూ చెరువులు, ప్రభుత్వ భూముల్లోని ఇళ్ల స్థలాలను కొని మోసపోవద్దని సూచించారు. గతంలో రోజంతా 2సెం.మీ. వాన పడేదని, ఇప్పుడు గంట, రెండు గంటల్లో 20సెం.మీ. నుంచి 40సెం.మీ. వానలు పడుతున్నాయన్నారు. 1908లో చోటు చేసుకున్న మూసీ మహా వరదల్లో వేల మంది చనిపోవడంతో అలాంటి పరిస్థితి రావొద్దని ఆ నాటి పాలకులు మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఆధ్వర్యంలో జంట జలాశయాలను నిర్మించారన్నారు. ఇప్పుడు తరచూ కుంభవృష్టి వానలు కురుస్తున్నాయని, ఈ నేపథ్యంలో మూసీ నదిని మరింత భద్రం చేసుకోవడంతో పాటు చెరువులు, కాలువలను సంరక్షించుకోవాలని సూచించారు. ఈ క్రమంలోనే హైడ్రాను ఏర్పాటు చేశామన్నారు. నిర్విరామంగా శ్రమిస్తూ ప్రభుత్వ లక్ష్యాలకు తగ్గట్టు పని చేస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు, అధికారులు, సిబ్బందికి ఈ సందర్భంగా సీఎం అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మంత్రి సీతక్క, గాయని కనకవ్వ స్థానికులతో కలిసి అరుణోదయ విమలక్క బతుకమ్మకుంటపై రాసిన పాట పాడారు. బతుకమ్మకుంట మళ్లీ అందుబాటులోకి రావడంతో తన పోరాటం ఫలించినట్లయిందని విమలక్క సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, జీహెచ్‌ఎంసీ మేయర్ విజయలక్ష్మి, ఉపమేయర్ శ్రీలతారెడ్డి, జిల్లా కలెక్టర్ హరిచందన, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

**6 ఎస్టీపీలు ప్రారంభం..**

బతుకమ్మ కుంటను పునః ప్రారంభించడానికి ముందు వంద శాతం మురుగు నీటిని శుద్ధి చేయడమే లక్ష్యంతో అంబర్‌పేట, మరో ఐదు ప్రాంతాల్లో నిర్మించిన మురుగునీటి శుద్ధి కేంద్రాల(ఎస్టీపీ) శిలాఫలకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి అంబర్‌పేటలో ఆవిష్కరించారు. అలాగే ఓఆర్ఆర్ పరిధిలోని 39 ప్రాంతాల్లోని స్థానిక సంస్థలు, గ్రామాల పరిధిలో రోజుకు 972 మిలియన్ లీటర్ల మురుగును శుద్ధి చేసే 39 ఎస్టీపీల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఈసీ సన్నాహాలు.. రంగంలోకి కేంద్ర పరిశీలకులు

- మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఈ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఈసీ కీలక చర్యలు చేపట్టింది.ఈ మేరకు ఆదివారం ఈసీ ఒక ప్రకటన విడుదల చేసింది. జూబ్లీహిల్స్‌తో పాటు, బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, దేశంలోని పలు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న మరికొన్ని అసెంబ్లీ స్థానాలకు కలిపి మొత్తం 470 మంది సీనియర్ అధికారులను కేంద్ర పరిశీలకులుగా నియమించినట్లు తెలిపింది. ఎన్నికల్లో అభ్యర్థులు పెట్టే ఖర్చుపై ఈ బృందాలు ప్రత్యేకంగా దృష్టి సారిస్తాయని స్పష్టం చేసింది.ఈ పరిశీలకులు జూబ్లీహిల్స్‌తో పాటు జమ్మూకశ్మీర్‌లోని బుద్గాం, నౌగ్రోటా, రాజస్థాన్‌లోని అంటా, ఝార?ండ్‌లోని ఘాట్‌శిల, పంజాబ్‌లోని తరన్ తారన్, మిజోరంలోని దంప, ఒడిసాలోని నువాపడ నియోజకవర్గాల్లో జరిగే ఉప ఎన్నికల్లో కూడా విధులు నిర్వర్తిస్తారని ఎన్నికల సంఘం తన ప్రకటనలో వివరించింది.ఇదే సమయంలో బిహార్ అసెంబ్లీ ఎన్నికలను బీజేపీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. 'మిషన్ బిహార్ విజయం' లక్ష్యంగా ప్రత్యేక వ్యూహంతో ముందుకెళ్తోంది. ఇందులో భాగంగా, కొందరు కేంద్ర మంత్రులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన 45 మంది ఎంపీలు, సీనియర్ నేతలకు కీలక బాధ్యతలు అప్పగించింది. వీరంతా తమకు కేటాయించిన లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని ఆరు అసెంబ్లీ సెగ్మెంట్లలో పార్టీ గెలుపు కోసం పనిచేయనున్నారు.

## వైద్యుల నిర్లక్ష్యంతో బాలిక మృతి....

- నాది తప్పులేదని వాపోతున్న:- వైదుడు
- వైద్యులు సకాలంలో వైద్యం అందించకపోవడంతో బాలిక మృతి చెందిందని తల్లిదండ్రులు ఆరోపణ...






పెబ్బేరు మున్సిపాలిటీ (సి కే న్యూస్)వైద్యుల నిర్లక్ష్యంతోనే ఓ బాలిక మృతిచెందిన సంఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో వెలుగుచూసింది. మృతురాలి కుటుంబ సభ్యులు, తెలిపిన వివరాల ప్రకారం%ౌ%వీపనగండ్ల మండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన శిరీష,రాముడు దంపతుల కూతురు రమ్య(05) ఆదివారం తెల్లవారుజామున కడుపునొప్పితో బాధపడుతుండగా దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన చిన్నారిని చికిత్స నిమిత్తం పెబ్బేరు పట్టణంలోని జనని హాస్పిటల్‌కు తీసుకొచ్చారు.హాస్పిటల్‌కు తీసుకొచ్చి తమ కూతురుని కాపాడాలని ఆస్పత్రి వైద్యులను వేడుకున్నారు.దీంతో ఆసుపత్రి వైద్యులు రెండు ఇంజక్షన్ ఇచ్చారు. తర్వాత బాలికకు కడుపు నొప్పి ఎక్కువ కావడంతో లోపల పేగు మడత పడిందని వేరే ఆస్పత్రికి తీసుకెళ్లాలని ఉచిత సలహా ఇచ్చారు.అక్కడి నుంచి మహబూబ్ నగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా బాలిక మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.పెబ్బేరు ప్రవేట్ ఆసుపత్రి వైద్యులు సరైన వైద్యం అందించకపోవడంతో పరిస్థితి విషమించి రమ్య మృతి చెందిందని బాలిక తల్లిదండ్రులు ఆరోపించారు.విషయం తెలుసుకున్న రమ్య బంధువులు ఆస్పత్రికి చేరుకుని పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు.

## భగత్ సింగ్ జయంతి వేడుకలు తపస్ ఆధ్వర్యంలో




సెప్టెంబర్ 28 (సీ కే న్యూస్) చేగుంట / చేగుంట మండల కేంద్రంలో తపస్ కార్యాలయంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసిన తపస్ నాయకులు. ఈ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ 1907 సెప్టెంబరు 28 పంజాబ్ రాష్ట్రములోని ( ప్రస్తుతం పాకిస్తాన్) బంగా గ్రామం లో జన్మించాడని, దాస్య సుంకలాల విముక్తికై,ప్రాణాలను తృణపాయంగా అర్పించి, ఉరి కంభం పై గర్జించి, ఆంగ్లేయుల వెన్నులో వణుకు పుట్టించిన విప్లవ వీరుడు,ఢిల్లీ వీధిలో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్య పరిచాడు అని, విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చిన గొప్ప సమరయోధుడు అని , అన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట, నార్సింగి ,మండల అధ్యక్షులు రావుల వెంకటేష్, తిగుల్లస్వామి, తపస్ చేగుంట మండల ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి కృష్ణమూర్తి,తపస్ జిల్లా ఉపాధ్యక్షులు సురేందర్, దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు.

- బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ సంఘం గ్రామం.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 28.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ వలిగొండ మండల ప్రజలకు సంఘం గ్రామ ప్రజలకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపినారు.దసరా పండుగ తెలంగాణ ప్రజలు మంచి వాతావరణంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సరదాగా గడుపుకోవాలని.

బతుకమ్మ అంటేనే తెలంగాణ మహిళ లోకానికి ప్రత్యేకమని. బతుకమ్మ పండుగ వారి జీవన విధానంలో ఒక భాగం అని మాట్లాడినారు .

# బునాదిగాని చెరువు నుండి అలుగు పోసిన సందర్భంగా స్వీట్లు పంచుకున్న కాంగ్రెస్ నేతలు.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 29. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పహిల్వాన్ పురం గ్రామం పరిధిలో గల బునాదిగాని చెరువు నిండి అలుగు పోస్తు ఉండడంతో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు అలుగు నీటి వద్ద పూలుచల్లి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ ప్రాంత రైతుల సాగునీటి కష్టాలను తీర్చిన అపర భగీరథుడని అన్నారు. బునాది గాని చెరువు పూర్తిగా నిండడంతో అలుగు పోస్తుందని దీని ద్వారా రెడ్ల రేపాక చెరువు నిండుతుందని చెరువు నుండి కాల్వకు నీటిని విడుదల చేసినట్లయితే కంచనపల్లి, పులిగిల్ల ఇతర గ్రామాల్లోని చెరువులు నిండుతాయని ఈ ప్రాంతం పూర్తిగా సస్యశ్యామలవుతుందని అన్నారు. ఈ ప్రాంత రైతాంగ సమస్యను తీర్చిన కుంభం అనిల్ కుమార్ రెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేసు బుచ్చిరెడ్డి, మామిడి సత్తిరెడ్డి, బత్తిని సహదేవ్, కాసుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



## మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కంచనపల్లి గ్రామంయూత్ అధ్యక్షులు జక్కా జంగారెడ్డి .



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు

సెప్టెంబర్ 28. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ వలిగొండ మండల ప్రజలకు సంఘం గ్రామ ప్రజలకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపినారు.దసరా పండుగ తెలంగాణ ప్రజలు మంచి వాతావరణంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సరదాగా గడుపుకోవాలని.

బతుకమ్మ అంటేనే తెలంగాణ మహిళ లోకానికి ప్రత్యేకమని. బతుకమ్మ పండుగ వారి జీవన విధానంలో ఒక భాగం అని మాట్లాడినారు .

## మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కంచనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి .

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 28. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ వలిగొండ మండల ప్రజలకు సంఘం గ్రామ ప్రజలకు సద్దుల బతుకమ్మ పండుగ శు భాకాంక్షలు తెలిపినారు.దసరా పండుగ తెలంగాణ ప్రజలు మంచి వాతావరణంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సరదాగా గడుపుకోవాలని.

బతుకమ్మ అంటేనే తెలంగాణ మహిళ లోకానికి ప్రత్యేకమని. బతుకమ్మ పండుగ వారి జీవన విధానంలో ఒక భాగం అని మాట్లాడినారు .




## గాంధీనగర్ కాలనీలో శ్రీ కోదండ రామస్వామి ఆలయ నిర్మాణానికి 1,11,116 రూపాయలు అందజేసిన కన్నెబోయిన సీతారామయ్య



సికె న్యూస్ చింతకాని ప్రతినిధి.జి పిచ్చయ్య: ఖమ్మం జిల్లా, చింతకాని మండలం, గాంధీనగర్ కాలనీలో నూతనంగా నిర్మాణం జరుపుకుంటున్న శ్రీ కోదండ రామస్వామి నూతన ఆలయ నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు, కేబుల్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కన్నెబోయిన సీతారామయ్య 1,11,116 రూపాయలు విరాళంగా అందజేశారు. ఆదివారం నూతనంగా నిర్మాణం జరుపుకుంటున్న శ్రీ కోదండ రామస్వామి ఆలయ ప్రాంగణ ప్రాంతంలో శ్రీదేవి నవరాత్రులలో భాగంగా చండీయాగం నిర్వహించారు. ఆ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన చండీయాగం అనంతరం శ్రీ కోదండ రామస్వామి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు లక్ష 11వేల116 రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కూరపాటి రామ్మోహన్ రాజు, బత్తుల కొండలరావు, గుంజ కృష్ణ, కోటేశ్వరమ్మ, ఆలయ పూజారి జనార్ధన్ తదితరులు పాల్గొని వారికి కృతజ్ఞలు తెలిపారు

## పార్టీ విధేయతే అంబటి కి దక్కిన మార్కెట్ పీఠం .

సికె న్యూస్ చింతకాని ప్రతినిధి.రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసే మత్కేపల్లి వ్యవసాయ మర్కెట్ కమిటి కి చైర్మన్ గా నాగులవంచ వాసి, చింతకాని మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క ప్రధాన అనుచరుడు అంబటి వెంకటేశ్వరావు తో పాటు, మరో 17 మంది డైరెక్టరు లు గా నియమిస్తూ ఉతర్వులు జారీచేసింది. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం తో పాటు, రైతు బిడ్డ , మాజీ జర్నలిస్టు(ఉదయం, వార్త), అంబటి కాంగ్రెస్ పార్టి కి వీరవిధేయుడిగా, నిత్యం ప్రజలకు అందుబాటులో లో ఉండే సింప్లిసిటీ వ్యక్తి గా మాస్ లీడర్ గా అంబటి గుర్తింపు పొందారు.చింతకాని మండలం నాగులవంచ లో మొదట వార్డు మెంబర్ గా రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టి , 2004 నాగులవంచ బి1 ఎంపిటీసీ గా 550 పైగా ఓట్ల మెజార్టీ తో విజయం సాధించారు. గత 10 సంవత్సరాలుగా చింతకాని మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడిగా కొనసాగుతూ, డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క , అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని ల అడుగు జాడల్లో చింతకాని మండలం లో కాంగ్రెస్ పార్టి బలోపెతానికి విశేష కృషి చెసారు. ఆ విధేయతే అంబటి కి మత్కేపల్లి వ్యవసాయ మర్కెట్ కమిటి కి చైర్మన్ పదవి వరించింది.లి

ఈ సందర్భంగా అంబటి మాట్లాడతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తన పై ఉంచిన నమ్మకాన్నీ వమ్ము చెయ్యకుండా ప్రతిష్ట తెస్తామన్నారు. చింతకాని, ముదిగొండ మండలాల రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చెస్తూ నుతన మర్కెట్ నిర్మాణం త్వరతగతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తానన్నారు. తనకి ఈ అవకాశం కల్పిస్తూ నిర్ణయం తీసుకున్న డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క కి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినిలకు హృదయపూర్వక కృత్ఞతలు తెలిపారు. నుతన మర్కెట్ కమిటి కి చైర్మన్ గా నియమితులైన అంబటి కి పలువురు అధికారులు, నాయకులు, మాజీ ప్రజాప్రనిధులు శుభాకాంక్షలు తెలిపారు.



## మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు.

- బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్ సంఘం గ్రామం.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి సెప్టెంబర్ 28. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ వలిగొండ మండల ప్రజలకు సంఘం గ్రామ ప్రజలకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపినారు.దసరా పండుగ తెలంగాణ ప్రజలు మంచి వాతావరణంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సరదాగా గడుపుకోవాలని.

బతుకమ్మ అంటేనే తెలంగాణ మహిళ లోకానికి ప్రత్యేకమని. బతుకమ్మ పండుగ వారి జీవన విధానంలో ఒక భాగం అని మాట్లాడినారు .

## మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు.

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిజేఆర్ యువసేన అధ్యక్షులు కీసరి కిరణ్ రెడ్డి సంఘం గ్రామం.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 28. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ వలిగొండ మండల ప్రజలకు సంఘం గ్రామ ప్రజలకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపినారు.దసరా పండుగ తెలంగాణ ప్రజలు మంచి వాతావరణంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సరదాగా గడుపుకోవాలని.

బతుకమ్మ అంటేనే తెలంగాణ మహిళ లోకానికి ప్రత్యేకమని. బతుకమ్మ పండుగ వారి జీవన విధానంలో ఒక భాగం అని మాట్లాడినారు .

# మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంబిబిఎస్ సీట్ సాధించిన గార్లపాటి మనిషా కు స్టెతస్కోప్ వితరణ....

## ఇది పాతర్లపాడు గ్రామానికి నిజంగా గర్వకారణం - మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగి ముఖేష్.

**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి.** మండలంలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన గార్లపాటి సైదులు -ఏసు కర్ణ దంపతుల కూతురు గార్లపాటి మనీషా పాతర్లపాడు గ్రామానికి వన్నె తెచ్చారు. నీట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ రాసి స్టేట్ లెవెల్ లో 3915 ర్యాంకు సాధించి ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీట్స్ సాధించిన విద్యార్థినికి మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం మరియు స్టెతస్కోప్ వితరణ ఇవ్వడం జరిగింది.ఇది గ్రామానికి నిజంగా గర్వకారణం మీ కృషి పట్టుదల ఫలించిందని మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగి ముఖేష్ హర్షం వ్యక్తం చేశారు. వీళ్ళ నాన్న తనకున్న రెండు గేదెలు మేపుకొని పాలు అమ్ముకుంటాడు తల్లి రోజు కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. కడు పేదరికం అనుభవిస్తున్న ఈ విద్య కుసుమం ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదివి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అనే నిరూపించింది.భవిష్యత్తులో ఒక మంచి వైద్యురాలుగా ప్రజలకు సేవ చేయాలని మనసారా కోరుకుంటున్నామని అన్నారు. నీ ప్రయాణం విజయాలతో నిండిపోవాలని మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్వేరో మధిర నియోజకవర్గం అధ్యక్షులు శ్యామ్, మధిర నియోజకవర్గం



బిఎస్పి పార్టీ నాయకులు దారెల్లి రమేష్, దారెల్లి సురేష్, మాతంగి వెంకయ్య, మాతంగి రాము, మాగి యశ్వంత్, గట్టిగుండె విక్కీ, గ్రామస్తులు మరియు వాళ్ల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లి లో ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు.



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్),సెప్టెంబర్ 28 ,** సిపిఐ జిల్లా నాయకులు , మాజీ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు గుగులోతు రామ్ చందర్ పాల్గొని భగత్ సింగ్ 118 వ జయంతిని టేకులపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ భగత్ సింగ్ జీవితం భారత దేశ యువత స్ఫూర్తి దాయకమని. అటువంటి మహనీయుని త్యాగాలను నేటి సమాజానికి తెలియజేసే బాధ్యత పాలకులదేనని వారు అన్నారు. భగత్ సింగ్ జయంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని తెలియజేశారు తెలియజేశారు. తక్షణమే భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించి యువతకు ఉద్యోగాలు కల్పించాలని వారు తెలియజేశారు. ప్రజల ఐక్యతను చీల్చే మతోన్మాద రాజకీయాలు నేడు దేశంలో విచ్చలవడిగా కొనసాగుతున్నాయని అన్నారు. భగత్ సింగ్ భారత దేశ స్వతంత్రం కోసం చేసిన పోరాటం ఆలోచనలు ఆయన చూపిన కార్యచరణ మనకు తరగని స్ఫూర్తిగా నిలుస్తాయనితో అన్నారు. యువజనులతో మమేకమై ఉత్తేజ భరితమైన ఉద్యమాలు సాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్చూర్ జబ్బర్ వర్షిత్ కార్తీక్ మోహన్ చిన్న కమల్ రవీందర్ యువరాజ్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్. ఎస్. పి క్వార్టర్స్ లో భారీ అన్నదానకార్యక్రమం .



**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి.**మండల పరిధిలోని నాగులవంచ ఎన్ ఎస్ పి క్వార్టర్స్ లో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి భారీ సంఖ్యలో మహిళా భక్తులు కూడా హాజరయ్యారు. కార్యక్రమంలో జర్నలిస్టులు సురేంద్ర కుమార్, మల్లేశ్వరి ,పిచ్చయ్య, తిరుపతా చారి, సందీప్ రెడ్డి, రామారావు,గ్రామ పెద్దలు అంబటి శాంతయ్య,ఆలస్యం బసవయ్య ,మునుకుంట్ల సుబ్బారావు, తోటకూరి వెంకట నరసయ్య ,అంబటి వెంకటి, సామినేని బాబురావు,తోటకూరి చిన్న, అంబటి సత్యనారాయణ,మద్దినేని వెంకటేశ్వర్లు ,కొండ గోపి, తోటకూరి పుల్లారావు, అంబటి లచ్చయ్య , అంబటి సత్యనారాయణ, తోటకూరి భాస్కర్, అంబటి సైదేశ్వరరావు ,అంబటి రాంబాబు, తన్నీరు వెంకటేశ్వర్లు, కే మా చంద్రశేఖర్ చిక్కు సాంబయ్య, వంకాయలపాటి శివ కందిమల్ల పుల్లయ్య ,కందర బోయిన తిరపయ్య, నెల్లూరు రమేష్ , రొయ్యల వెంకట నరసయ్య, కొమ్మినేని బాబు, కందిమల్ల రామారావు, అయినాల నాగేశ్వరరావు, బైరు వెంకటేశ్వర్లు, కందరు పోయిన కొండలు , మోతుకూరి సత్యనారాయణ, నన్నక నాగేశ్వరరావు, కే మా వెంకటేశ్వర్లు ,మల్లెల గిరి, కొక్కునరసింహారావు , కమల శ్రీ, ఆలస్యం పుల్లమ్మ, జొన్నలగడ్డ రాణి ,అంబటి పద్మ , స్వప్న, గల్లీ గ్యాంగ్ యూత్ కమిటీ,
గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు మరియు కమిటీ డైరెక్టర్లు ను సన్మానించిన మండల సిపిఐ పార్టీ నాయకులు



**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి.**కాంగ్రెస్ పార్టీ చింతకాని మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు నూతనంగా ఏర్పాటైన మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవి పొందిన సందర్భంగా వారికి మరియు మండలంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా పదవి పొందిన అందరికి సిపిఐ చింతకాని మండల సమితి తరుపున హృయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు పావులూరి మల్లిఖార్జునరావు సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు సిపిఐ మండల సహాయ కార్యదర్శి మార్గం శ్రీను తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల అధ్యక్షులు దొబ్బల వెంగళరావు మండల నాయకులు సతీష్ తదితరులు పాల్గొన్నారు


# భారీ అన్నదాన కార్యక్రమం.



**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి.**నాగులవంచ గడివి సెంటర్ వద్ద కనకదుర్గమ్మ విగ్రహం దగ్గర భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు కనకదుర్గమ్మ విగ్రహం దగ్గర హెూమం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆలస్యం వెంకటేశ్వర్లు, అంబటి శాంతయ్య, ఆలస్యం బసవయ్య, మునుకుంట్ల సుబ్బారావు, అంబటి సైదేశ్వర రావు, తోటకూరి వెంకట నరసయ్య, చావా అరుణ్ కుమార్ ,మద్దినేని వెంకటేశ్వర్లు, అంబటి లచ్చయ్య , ఆలస్యం రవి, ఆలస్యం శ్రీను,ఆలస్యం నరసయ్య,మైలవరపు లింగయ్య, కొమ్మినేని బాబు, విగ్రహం దాత తాత శ్రీను, జర్నలిస్టులు సురేంద్ర కుమార్, పిచ్చయ్య, మల్లేశ్వరి ,జి రామారావు ,గంటల తిరుపతి చారి,సందీప్ రెడ్డి,నిర్వహణ కమిటీ సభ్యులు ఆలస్యం వెంకట్రావు, బండి అనిల్ కుమార్,పాపినేని అవినాష్,పొన్నం అభిరామ్, ఆలస్యం నరసయ్య, ఆలస్యం రామారావు ,కిలారితరుణ్ ,అభిలాష్ , నెల్లూరిసురేష్ ,బండి గౌతమ్, ,ఆలస్యం సుధాకర్, అంబటి సాకేత్, ,వల్లభి గోవిందరావు , రౌతునరేష్, కాసరగడ్డ బంటి ,ఆలస్యం నరసయ్య, డాక్టర్ మురళి, తన్నీరు విక్కీ,ఆలస్యం కృష్ణ కాంత్, నేతివెంకటనరసయ్య ఆత్మకూరినాగేశ్వరరావు, ఆలస్యం సందీప్ పాల్గొన్నారు.

# మత్కేపల్లి నూతన వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ ను అంబటి వెంకటేశ్వరరావుని సన్మానించిన మండల టిడిపి పార్టీ నాయకులు.

**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి.**మత్కేపల్లి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా చార్జి తీసుకున్న అంబటి వెంకటేశ్వరరావు కి వారి పాలకవర్గమునకు చింతకాని మండల టిడిపి అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు నన్నక రామారావు మరియు మండల నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు తాళ్లూరి రాము తదితరులు వారికి అభినందనలు తెలియజేసి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపినారు



# గ్రూప్ 2 ఉద్యోగం పొందిన పొనుగోటి ఉపేందర్.



శాలువాతో ఘనంగా సత్కరించిన కిలారు జగన్మోహనరావు.

**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల కేంద్రంలో లోని వ్యవసాయ కుటుంబం నుండి ఎన్నో ఏళ్ల కష్టాల నుండి మండలంలో యువతకు ఆదర్శం గా నిలిచిన పొనుగోటి ఉపేందర్.రాష్టంలో గ్రూప్ 2 ఫలితాలలో చింతకాని గ్రామానికి చెందిన పొనుగోటి ఉపేందర్ ని శాలువాతో సత్కరించిన మాజీ చెన్నకేశవ స్వామి దేవాలయం చైర్మన్,నీటి సంఘం అధ్యక్షుడు కిలారు జగన్మోహనరావు.జగన్మోహనరావు మాట్లాడుతూ యువత ఉపేందర్ ని ఆదర్శంగా తీసుకుని చదువు మీద దృష్టి పెట్టాలని,తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కిలారు మనోహర్,కిలారు వేణు గోపాల్,కిలారు బాబు రావు,మాజీ ఎంపి టీ సి మెకనబోయిన రాంబాబు,రహ్మతుల్లా,షంషుద్దీన్,కోలా నాగేశ్వర్రావు,జహీర్ ఖాన్,పొనుగోటి వెంకటేష్,పొనుగోటి రత్నాకర్,కొడవకంటి మోహనరావు,గడ్డం వెంకటేశ్వర్లు.గంధసిరి శ్రీను,పొట్ల బాబు,రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా చార్జి తీసుకున్నా అంబటి వెంకటేశ్వరరావు.



**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి.**మత్కేపల్లి గ్రామంలో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా అంబటి వెంకటేశ్వరరావు పాలకవర్గం సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై, శుభాకాంక్షలు తెలిపారు.
మార్కెట్ కమిటీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్‌గా పర్సగాని తిరుపతిరావు కమిటీ డైరెక్టర్లుగా నర్సంశెట్టి శ్రీనివాసరావు, బందెల నాగార్జున, మట్ట బాబు రామిరెడ్డి, కాసిం సాహెబ్, మేకపోతుల రేవతి, వడ్డెల్లి వీరరాఘవులు, భూక్య బాలాజీ, వెంకటప్పయ్య, సత్యం గౌడ్, సింగు లక్ష్మి చార్జి స్వీకరించారు.
ఈ అవకాశాన్ని కల్పించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క కి, అలాగే అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందిని భట్టి విక్రమార్క కిమార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు కమిటీ మెంబర్లు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, రైతుల అభ్యున్నతి కోసం మరింత కృషి చేస్తానని అంబటి వెంకటేశ్వరరావు కమిటీ మెంబర్లు తెలిపారు..
ఈ కార్యక్రమంలో.. జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, జోన్ ఇన్చార్జులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు. తదితరులు పాల్గొన్నారు.

# జడ్జి మాదినేని రాధాకృష్ణ గుండెపోటుతో మృతి



**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి.**సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ మాదినేని నారాయణ రెండవ కుమారుడు మాదినేని రాధాకృష్ణ (వయసు 67) నిన్న 27 న మధ్యాహ్నం హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ లో గుండెపోటుతో మరణించారు.
%జ్రూవీ% పార్టీ సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర రావు బామ్మర్ది, లక్ష్మీపురం సొసైటీ అధ్యక్షులు మాదినేని వీరభద్రరావు తమ్ముడు.మాదినేని రాధాకృష్ణ వికారాబాద్ నాంపల్లి స్టేషన్ కోర్టు జడ్జిగా విధులు నిర్వహించారు, హైదరాబాద్ వికారాబాద్ కన్స్యూమర్ కోర్టులో ప్రస్తుతం పనిచేస్తున్నారు.
అంత్యక్రియలు నేడు (29న) సోమవారం ఉదయం 9 గంటలకు వారి స్వగ్రామం బోనకల్ మండలం, గోవిందాపురం ఎల్ లో జరుగుతాయి.

# అక్టోబర్ 6 న చౌటుప్పల్ లో వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల మహాసభ.

## - ముఖ్య అతిథిగా హాజరు కానున్న ఎమ్మార్పియస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ.

**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) సెప్టెంబర్ 28:**చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చీమ గండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వృద్ధులు వికలాంగుల చేయూత పెన్షన్ దారుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గొని మాట్లాడుతూ అక్టోబర్ 6 వ తేదీన చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోనిచౌటుప్పల్,పోచంపల్లి, సంస్థాన్ నారాయణపురం,రామన్నపేట,మండలాల పెన్షన్ దారుల మహా సభ జరుగుతుందని అన్నారు. ఈ సభకు నాలుగు మండలాల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల నుండి అన్ని రకాల చేయూత పెన్షన్ దారులు మహాసభకు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం నాయకులు, గడ్డం ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్, మరియు వికలాంగులు,వృద్ధులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## నూతన వ్యవసాయం మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు ను మరియు కమిటీ డైరెక్టర్ ను సన్మానించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్



**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఈరోజు మార్కెట్ కమిటీ చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేసినటువంటి అంబటి వెంకటేశ్వరరావు ని అలాగే డైరెక్టర్ గా ఎస్కే కాసిం ని సత్కరించడానికి వచ్చినటువంటి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ అలాగే చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే మజీద్ టిడిపి అధ్యక్షులు మల్లెల వెంకటేశ్వర్లు చింతకాని మాజీ సర్పంచ్ బండి సైదేశ్వర రావు అలాగే మాజీ సర్పంచ్ బండి తిరపయ్య కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి పుషికల సైదులు అలాగే వడ్రానపు రామయ్య బండి శ్రీను మాజీ ఎంపీటీసీ చెరుకుపల్లి రాంబాబు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# ఓటు - ప్రతి పౌరుని హక్కు, దేశ అభివృద్ధికి బలమైన ఆయుధం.

- నియోజకవర్గ బీసీ సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప



**సి కే న్యూస్ షాద్ నగర్:సెప్టెంబర్ 28:** ఓటు –ప్రతి పౌరుని హక్కు, దేశ అభివృద్ధికి బలమైన ఆయుధం అనీ బీసీ సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప అన్నారు. తాను మాట్లాడుతూ...

ప్రతి ఒక్కరి ఓటు విలువైనది. కానీ నకిలీ ఓట్లు, దొంగ ఓట్లు పెరగడం వల్ల నిజమైన ప్రజాస్వామ్యం దెబ్బతింటుంది. ఈ సమస్యను నివారించడానికి ఓటర్ల గుర్తింపు కార్డులను ఆధార్ కార్డుతో లింక్ చేయడం చాలా ముఖ్యమైన అడుగు.

ఓటర్ కార్డు ఆధార్‌తో లింక్ చేస్తే %–% ఒక వ్యక్తి ఒక్కసారే ఓటు వేయగలడు. నకిలీ పేర్లు, దొంగ ఓట్లు పోపోతాయి. ఎన్నికల ప్రక్రియ మరింత పారదర్శకంగా మారుతుంది. ప్రజాస్వామ్యం బలపడుతుంది.కాబట్టి ప్రతి ఓటరు తమ ఓటర్ కార్డును ఆధార్ కార్డు తో వెంటనే లింక్ చేసుకోవాలి. ఇది మన సమాజానికి ఉపయోగపడే ఒక మంచి నిర్ణయం. నిజాయితీగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగడానికి ఇది అవసరం.

జాగ్రత్తగా ఓటు వాడితేనే నిజమైన నాయకత్వం వస్తుంది. ఆధార్%–%ఓటు లింక్ చేసి ప్రజాస్వామ్యాన్ని బలపర్చండి.అనీ అన్నారు....

## మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు.

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ ఎంపీటీసీ రేఖల ప్రభాకర్ గౌడ్ .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 28.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకులసోమారం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ వలిగొండ మండల ప్రజలకు సంఘం గ్రామ ప్రజలకు సద్దుల బతుకమ్మ పండుగ శు భాకాంక్షలు తెలిపినారు.దసరా పండుగ తెలంగాణ ప్రజలు మంచి వాతావరణంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సరదాగా గడుపుకోవాలని.

బతుకమ్మ అంటేనే తెలంగాణ మహిళ లోకానికి ప్రత్యేకమని. బతుకమ్మ పండుగ వారి జీవన విధానంలో ఒక భాగం అని మాట్లాడినారు .

## శివాజీ యువజన మండలి కార్యాలయానికి ఫర్నిచర్ అందజేసిన వ్యాపార వేత్త తొర్ర విష్ణు

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ :** ఆత్మకూర్(ఎం) మండల కేంద్రంలోని శివాజీ యువజన మండలి కార్యాలయానికి ఫర్నిచర్ కావాలి అని తెలియజేయగానే, తొర్ర యాదమ్మ జ్ఞాపకార్థంగా,వారి కుమారుడు,ప్రముఖ పారిశ్రామిక వేత్త మరియు సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ తొర్ర విష్ణు తమ సహృదయతను చాటుతూ స్వచ్ఛందంగా ఫర్నిచర్ అందజేయడం జరిగింది వారి దాతృత్వానికి శివాజీ యువజన మండలి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ,వారి సేవా భావనకు అభినందనలు తెలిపి వారికీ సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో శివాజీ యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షులు కోరే మల్లేష్, సరస్వతి విద్యాలయం ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య, రాచమల్ల సత్తయ్య, రంగ శ్రీను, ఎలగందుల శ్రీను, కోరే వెంకన్న, యువజన మండలి సభ్యులు దిగోజు శ్రీనివాస చారి,మురారిశెట్టి వెంకన్న, తవిటి వెంకన్న,సాధు కార్తీక్, కోరే మహేష్, పంజాల వివేకానంద, పంజాల రాజు, నాతి వినయ్, కోరే హరీష్, లోడి ప్రదీప్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెర్ల గ్రామంలో స్థానిక ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం

**మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్**




**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** ఆత్మకూర్(ఎం) పల్లెర్ల గ్రామ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ రేపు జరగబోయే స్థానిక ఎన్నికలలో పల్లెర్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ పార్టీ కోసం నాయకులు ఐక్యంగా ఉండి పార్టీ కోసం పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో కోరే బిక్షపతి జిల్లా నాయకులు మామిడి శ్రీనివాస్ రెడ్డి మండల సెక్రెటరీ జనరల్ గడ్డం దశరథ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గానగాని మల్లేష్ గౌడ్ మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి, నిమ్మ రెడ్డి నరేందర్ రెడ్డి వంటిపెట్టి మహేందర్ రెడ్డి లోడి రాజేందర్ గౌడ్, మేడి లక్ష్మి రామ లక్ష్మయ్య,మంగ శ్రీనివాస్ జలపాల శేఖర్, అంబోజు నాగయ్య నిమ్మ రెడ్డి అశోక్ రెడ్డి,దండు ప్రసన్న యాట వెంకన్న,దండు మల్లేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రాగల రెండురోజులు భారీ వర్షాలు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** తెలంగాణలో రాగల రెండురోజులు భారీ వర్షాలు


తెలంగాణలో రాగల రెండురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. పశ్చిమ విదర్భ, పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన వాయుగుండం దాదాపు పశ్చిమ దిశకు కదిలి అల్పపీడనంగా బలహీనపడిందని వాతావరణశాఖ పేర్కొంది. ఈ క్రమంలో సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలోని పలు చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది.

# దుర్గాదేవి ఆశీస్సులు మండల ప్రజల పై ఉండాలి -వైశ్య సంఘం సభ్యులు



**సెప్టెంబర్ 28 (సికేన్యూస్) చేగుంట:** దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని గ్రామ వైశ్య సంఘం సభ్యులు పబ్బ శ్రీనివాస్, పబ్బ నాగేష్ , శ్రీరామ్ చంద్రమౌళి, అన్నారు, ఆదివారం చందాయిపెట్ గ్రామంలో శివాజి యూత్ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ దుర్గాదేవి మండపం వద్ద కుంకుమ పూజలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు,, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, దేవీ నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళ భక్తులు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఆధ్యాత్మికతకు, సామూహిక ఐక్యతకు, గ్రామాభివృద్ధికి, ఒక స్ఫూర్తిదాయక,ఉదాహరణగా నిలుస్తుందని .ఆధ్యాత్మికతకు, సామూహిక ఐక్యతకు, గ్రామాభివృద్ధికి ఒక స్ఫూర్తిదాయక ఉదాహరణగా నిలుస్తుందని చెప్పారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన, పబ్బ శ్రీనివాస్ , పబ్బ నాగేష్ , శ్రీరామ్ చంద్రమౌళి కి శివాజీ యూత్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమం లో దేవీ నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఏడవ రోజు అమ్మవారు శ్రీ మహా చండి దేవిగా దర్శనం




**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
ఆత్మకూరు మండల కేంద్రం లో శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం లో ఏడవ రోజు అమ్మవారు శ్రీ మహా చండీ దేవి గా దర్శనం ఇచ్చారు ఆలయ దర్మకర్త లు ఏనుగు సుగంధిని సురేందర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద పండితులు అంఖిత్ శర్మ భక్తులకు కుంకుమ పూజ జరిపించారు ఈ కార్యక్రమంలో దేవాలయ భక్తులు లోడి శంకర్ రోహిణి మనోహర్ లాల్ ఎద్దు మత్యగిరి కోల లక్ష్మయ్య పాల్గొన్నారు అమ్మవారి సేవ ను యువజన సంఘం సభ్యులు గట్టు విశాల్ సూర్య మహేశ్ బండారి సాయి కృష్ణ లోడి ప్రదీప్ ధనరాజ్ పవన్ లోడి సాయి కుమార్ సాయి చరణ్ లోడి వినోద్ లోడి మణికంఠ ఎల్మనేటి మత్యగిరి పాశం మణికంఠ శిగపంజాల వివేక్ వివేక్ రాజ్ బీసు నరేశ్ బూడిద శివ సాయిరాం నాతి పవన్ కోరె దుర్గా ప్రసాద్ ఉగ్గె ప్రమోద్ కోరె ప్రసాద్ పొన్నగాని నితీన్ కోరె హరీశ్ గట్టు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.ం

## సాంప్రదాయ బద్ధంగా పండుగలు జరుపుకోవాలి

- పతంజలి యోగ సెంటర్ లో మహాలక్ష్మి అవతారంలో అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- సాంప్రదాయ బద్ధంగా పండుగలు జరుపుకోవాలి
- సాయం సంధ్య వేళ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- పూజా కార్యక్రమాల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్ తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు



**సి కే న్యూస్ షాద్ నగర్:సెప్టెంబర్ 28:** నవరాత్రులు అమ్మవారి శక్తికి ప్రతీక, మహంకాళి రూపంలో అమ్మవారు ఉంటే భూల శంకరునిగా శివయ్య మన కోరికలన్నీ నెరవేరుస్తాడని, భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే అమ్మవారు అందరిని చల్లగా చూస్తుందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. పతంజలి యోగ సెంటర్ లో ఘనంగా జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ఈరోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో దర్శనమీయగా సాయం సంధ్య వేళ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలలో భాగంగా వేద పురోహితులు తీర్థప్రసాదాలను అందించి అమ్మవారి ఆశీస్సులు అంజయ్య యాదవ్ కు ఎల్లప్పుడూ ఉండాలని ఆశీర్వదించారు. అనంతరము దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులైన గోవిందు శ్రీనివాసచారి, పల్లె శ్రీనివాస్ రెడ్డి, టాప్ సన్ వెంకటేష్, చింతలపల్లి నరసింహారెడ్డి, గంతల నాగరాజు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు శాలువా కప్పి సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ అమ్మవారి శక్తి అనంతమైనదని, శరన్నవరాత్రుల్లో అమ్మవారు వివిధ రూపాలలో దర్శనమిస్తుందని, ప్రతి రూపంలో ప్రజలందరి కోరికలు నెరవేరుస్తుందని, పండుగలు సాంప్రదాయ బద్ధంగా జరుపుకోవాలని, బతుకమ్మ పండుగను కూడా డీజే సౌండ్ లతో కాకుండా సాంప్రదాయ బద్ధంగా చప్పట్లతో ఆడుకోవాలని, బతుకమ్మ పండుగ తీరొక్క పూల పండుగ అని, సైన్స్ పరంగా ప్రతి పువ్వు ఔషధ గుణాలు కలిగి ఉంటుందని మన సాంప్రదాయాన్ని మనమే పరిరక్షించుకొని ముందు తరాలకు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్, బీఆర్ఎస్ నాయకుడు ఎల్మర్తి వీరేశం గుప్తా, మాజీ కౌన్సిలర్లు ప్రేమలత యుగంధర్, కౌసల్య జూపల్లి శంకర్, పిల్లి శారద శేఖర్, చీపిరి రవి యాదవ్, నక్కల వెంకటేష్ గౌడ్ తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు, అధిక సంఖ్యలో మహిళలు, అమ్మవారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వ్యవసాయం మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు ను మరియు కమిటీ డైరెక్టర్లు ను సన్మానించిన మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఈరోజు చింతకాని– ముదిగొండ మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం చేసినటువంటి అంబటి వెంకటేశ్వరరావు ని అలాగే డైరెక్టర్లు బిందెల నాగార్జున్ మరియు ఎస్.కె కాసిం పర్స్ గాని తిరుపతిరావు ని సత్కరించడానికి వచ్చినటువంటి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ ఆత్మ కమిటీ చైర్మన్ కొప్పుల గోవిందరావు అలాగే చిన్న మండవ గ్రామ శాఖ అధ్యక్షులు పర్స్ గాని వెంకట రాములు చింతకాని మండలం సేవ దళ అధ్యక్షుడు పర్స్ గాని సతీష్ మరీదు రామకృష్ణ వల్లభట్ల రమేష్ మోచర్ల చంద్రశేఖర్ జి పిచ్చయ్య రిపోర్టర్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల గెలుపే లక్ష్యంగా వ్యూహాత్మక చర్చలు

**బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా స్థాయి నాయకుల సమావేశం**

**సి కే న్యూస్ షాద్ నగర్:సెప్టెంబర్ 28:**

రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో పార్టీ గెలుపు లక్ష్యంగా అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ మంత్రివర్యులు శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారు, మాజీ ఎమ్మెల్యే శ్రీ అంజయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు శ్రీ క్యామ్ మల్లేష్ , శ్రీ కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపుతోనే జిల్లా ప్రజలు సంక్షేమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని, పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని తెలిపారు.

అనంతరం, శంషాబాద్ హుడా కాలనీలో బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన "కాంగ్రెస్ ప్రభుత్వ బాకీ కార్డు" పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్డుల ద్వారా ప్రభుత్వం ఇంకా పూర్తి చేయని హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లారు.



# బోనకల్ మండలం జానకిపురం గ్రామంలో నూతన అంగన్వాడి భవనం మరియు గ్రామపంచాయతీ భావనాలకు శంకుస్థాపన చేసిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు.




**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి.** మధిర నియోజకవర్గం బోనకల్ మండలం జానకిపురం గ్రామంలో నూతన అంగన్వాడీ భవనం మరియు గ్రామ పంచాయితీ భవనాలకు శంకుస్థాపన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పాల్గొన్నారు.

గ్రామానికి విచ్చేసిన వెంటనే ప్రజల ఆనందముతో ఉప్పంగిపోతూ పూలు వర్షం కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికారు

ఈ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అభివృద్ధి, బాలల భవిష్యత్తు కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# జడ్పీటిసి రేసులో కన్నెబోయిన సీతారామయ్య

- మండలంలో బీసీ సామాజిక వర్గం అండగా ఉండటం కలిసి వచ్చే అంశం..
- జనరల్ స్థానానికి బీసీ సామాజిక వర్గం నుంచి గట్టిగా పోటీ ఇచ్చే అవకాశం..
- మండల ప్రజల్లో మంచి ఆదరణ పొందిన వ్యక్తిలి
- ముగ్గురు మంత్రులు అండగా ఉండటం కలిసివచ్చే అంశం
- గత 30 సంవత్సరాల కుటుంబం కాంగ్రెస్ పార్టీలో ఉండడం కలిచివచ్చే అంశం



**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి.**

చింతకాని మండల జడ్పీటిసిగా జనరల్ స్థానానికి కేటాయించడం జరిగింది.. ఈ జనరల్ స్థానానికి బిసి సామాజిక వర్గం కూడా గట్టిగా పోటీ ఇచ్చే అవకాశం ఉంది.. రానున్న జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలలో జడ్పిటిసి గా పోటీ చేయనున్న ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు కన్నెబోయిన సీతారామయ్య చింతకాని మండల 26 గ్రామపంచాయతీలలో పేరు ఉన్న నేత కన్నెబోయిన వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు గా, గత 30 సంవత్సరాలుగా కేబుల్ ఆపరేటర్ గా ప్రభుత్వ సంకేమా పథకాలు అందరికీ అందేవిధంగా వివిధ గ్రామాలలో పేదవారికి నిత్యం అందుబాటులో ఉంటూ నిత్యం పేదవారికి కష్టాలు తీరుస్తూ చింతకాని మండలంలో పలు గ్రామపంచాయతీలలో ఎవరు ఫోన్ చేసినా స్పందించే నాయకుడు. చిన్న వారి దగ్గర నుండి పెద్ద నాయకులు దాకా కలుపుకొని పోయే తత్వం సీతారామయ్య ది,రానున్న జడ్పిటిసి రేసులో కన్నెబోయిన సీతారామయ్య బలమైన సమాజిక బీసీ నేతగా తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి మొదటి నుంచి అతి దగ్గరగా నమ్మకంగా వారి అడుగులో అడుగు వేస్తూ ఉండుకుంటూ రూమర్లు లేని నేతగా చింతకాని మండలం లో కన్నెబోయిన సీతారామయ్య కు సొంతం.ఈ సందర్భంగా జడ్పిటిసి రేసులో బీసీ సామాజిక వర్గం నుంచి ఉన్నట్లు తెలుస్తుంది.

# జనాభా ప్రాతిపదికనా రిజర్వేషన్ ఖరార్ చేయాలి

**పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్**



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ( వెంకటేష్), సెప్టెంబర్ 28** ,టేకులపల్లి మండల కేంద్రంలో ఆదివారం జరిగిన ప్రగతిశీల యువజన సంఘం మండల కమిటీ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ మాట్లాడుతూ జడ్పిటిస, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ వార్డులు జనాభా కనుగుణంగా కాకుండా ఇష్టాను రీతిలో రిజర్వేషన్ కల్పించడం సరైనది కాదని ఆయన డిమాండ్ చేశారు . గత ఎన్నికల్లో ఎలా అయితే రిజర్వేషన్ కల్పించారో ఆ ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించకపోవడం దీని వెనక ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. అదేవిధంగా రొటేషన్ పద్ధతిలో కాకుండా జనాభా ప్రాతిపదిగిన రిజర్వేషన్ కల్పించకపోవడంతో తీవ్రమైన అభివృద్ధికి నష్టం కలిగే అవకాశం ఎక్కువగా ఉందని, వెంటనే రిజర్వేషన్ ప్రక్రియను పున పరిశీలించి తక్షణమే డ్రా పద్దతి కాకుండా పాత పద్ధతి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని లేనిపక్షంలో న్యాయస్థానాన్ని అనుసరించాల్సి వస్తుందని వారు అన్నారు . ఈ ప్రక్రియను సర్దుబాటు చేయాలని వారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటి కైన ప్రభుత్వం జనాభా పతిపదం గా రిజర్వేషన్ కల్పించాలని లేనిపక్షంలో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో దశ వారిగా ఆందోళన కార్యక్రమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం మండల కార్యదర్శి తోటకూరి సతీష్ కుమార్. మండల అధ్యక్షులు కోడెం రవి , నాయకులు భూక్య లక్ష్మణ్, జార్జి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మధిర నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన లు చేసిన రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు



**సికె న్యూస్ ప్రతినిధి బోనకల్, సెప్టెంబర్-28:** రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు బోనకల్ మండలం నారాయణపురం వద్ద మధిర నియోజకవర్గ పలు అభివృద్ధి పనులకు ఆదివారం శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు.

ఈ సందర్భంగా రూ. 333 లక్షల వ్యయంతో రావినూతల నుండి చిన్నబీరవల్లి వయా నారాయణపురం బీటీ రోడ్ నిర్మాణ పనులకు, తూటికుంట్ల ఎస్సీ కాలనీలో రూ. 66 లక్షల వ్యయంతో నిర్మించే అంతర్గత సిసి రోడ్ నిర్మాణ పనులకు, చింతకాని మండలంలో రూ. 695 లక్షల వ్యయంతో మత్కేపల్లి నుండి తిర్లాపురం రోడ్డు పునర్నిర్మాణం పనులు, నాగిలిగొండ ఎస్సి కాలనీలో 85 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, పాతర్లపాడు ఎస్సి కాలనీలో 85 లక్షల వ్యయంతో లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, కోమట్లగూడెం ఎస్సి కాలనీలో 70 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, తిమ్మినేనిపాలెం ఎస్సి కాలనీలో 62 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, చింతకాని ఎస్సి కాలనీలో 44 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, మత్కేపల్లి ఎస్సి కాలనీలో 36 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, నరసింహాపురం ఎస్సి కాలనీలో 18 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, రైల్వే కాలనీ నాగులవంచ లో 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, తిమ్మినేనిపాలెం లో 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణ పనులకు, ముదిగొండ మండలంలో వల్లపురం ఎస్సి కాలనీలో 63.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, గోకినేపల్లి ఎస్సి కాలనీలో 44 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, వల్లభి ఎస్సి కాలనీలో 41.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, సువర్ణాపురం ఎస్సి కాలనీలో 34 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, చిరుమర్రి లో 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు, మధిర మండలంలో సిరిపురం ఎస్సి కాలనీలో 170 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు,నిధానపురం ఎస్సి కాలనీలో 88 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, మహాదేవపురం ఎస్సి కాలనీలో 142 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, రాయపట్నం లో 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, నిధానపురం, మాటూరు-1, మాటూరు-3 లలో 36 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవన కేంద్రాల నిర్మాణ పనులకు శంఖుస్థాపన, మహాదేవపురం లో 36 లక్షలతో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్ర భవనానికి ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఇఇ తానేశ్వర్, పీఆర్ ఇఇ మహేష్ బాబు, ఏడి అగ్రికల్చర్ విజయ్ చందర్, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పెంపుడు జంతువులకు ఉచితంగా రేబీస్ టీకాలు : పశువైద్యాధికారి విజయ్ కుమార్




**పెబ్బేరు సెప్టెంబర్/28 (సి కే న్యూస్)** ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా పెబ్బేరు పట్టణంలోని పశు వైద్యశాలలో పశు వైద్యాధికారి విజయ్ కుమార్ పెంపుడు జంతువులైన కుక్కలకు, ఆదివారం రేబీస్ వ్యాధి టీకాలను ఉచితంగా వేయడం జరిగింది.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. జూనోట్రిక్ వ్యాధులు అనగా జంతువల నుండి మనుషులకు వచ్చే వ్యాధులని, ఈ వ్యాధులలో రేబీస్ అనే వ్యాధి చాలా భయంకరమైనదని అన్నారు. ఈ రేబీస్ వ్యాధి ముఖ్యంగా పెంపుడు కుక్కలు, పిల్లులు మొదలగు జంతువుల ద్వారా మానవులకి సంక్రమిస్తుందని అన్నారు.పెంపుడు జంతువులకు,ముఖ్యంగా కుక్కలకు, యజమానులు యాంటీ రేబీస్ టీకాలు తప్పనిసరిగా వేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శివాజీ, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ షాప్ ను ప్రారంభించిన మాజీ మంత్రి:- సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి..



**పెబ్బేరు సెప్టెంబర్28 (సి కే న్యూస్)** పెబ్బేరు పట్టణ కేంద్రంలోని సుభాష్ చంద్ర బోస్ చౌరస్తా లో వడ్డె రమేష్ ఏర్పాటు చేసిన నూతన సోనీ మొబైల్ షాప్ ను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ వడ్డే రమేష్ బ్రదర్స్ కు శుభాకాంక్షలు చెప్పారు. మీ వ్యాపారం అభివృద్ధి చెందాలని అలాగే యువత గవర్నమెంట్ జాబ్ అనకుండా వ్యాపారం లోకి కూడా రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ,మాజీ వైస్ చైర్మన్ కర్రెస్వామి, మండల అధ్యక్షులు వనం రాములు పట్టణ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి,వడ్డే ఈశ్వర్,రాజశేఖర్,వీరస్వామి,జూదం వెంకటేష్,మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# దుర్గామాత సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం

- అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఐ మన్మథ కుమార్



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)సెప్టెంబర్ 28:** చౌటుప్పల్ మండలంలోని గ్రామంలోని అరుంధతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీర్వాదంతో చౌటుప్పల్ మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారికి పూజలు నిర్వహించానని తెలిపారు.ఈ కార్యక్రమంలో అరుంధతి యూత్ కమిటీ సభ్యులు, దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ జయంతి ఘన నివాళి




**సంగారెడ్డి జిల్లా, సికె న్యూస్ ప్రతినిధి** విప్లవ వీరుడు, స్వాతంత్ర సమరయోధులు, భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర సంగారెడ్డి జిల్లా కేంద్రం లో భగత్ సింగ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భగత్ సింగ్ అతి చిన్న వయసులోనే భారత దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలకు సైతం లెక్క చేయకుండా బ్రిటిష్ పాలకూల పై విరోచత పోరాటం చేశారని అయన ధైర్య సాహసాలు, తెగువ బ్రిటిష్ వారి గుండెల్లో దడ పుట్టించాయని అయన పోరాట స్పూర్తితో నేటి యువత ఆదర్శంగా తీసుకోని తమ చుట్టూ ఉన్న సమస్య ల మీద పోరాటం చేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమం ఫోరమ్ ఉపాధ్యక్షులు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, సహకార్యదర్శి గడ్డం శ్రీకాంత్, పాండురంగం, తాంద్ర రాజు, ఎంఎస్ఎన్ గిరి, పోతిరెడ్డిపల్లి యువత శ్రీకాంత్ రెడ్డి, మున్నూరు సతీష్ నితిన్, తదితరులు పాల్గొన్నారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# అండాశయాలకు తిత్తుల గండం

అండాశయ నీటితిత్తులు.. పాలీసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీఓఎస్).. పేరేదైనా ఇప్పుడు ఎంతోమంది అమ్మాయిలను, యువతులను కలవర పెడుతున్న పెద్ద సమస్య ఇదే. అవాంఛిత రోమాలు, మొటిమల వంటి వాటితో ఇబ్బంది పెడుతోంది. దీన్ని తగ్గించుకోవటంలో చికిత్సల కన్నా జీవనశైలి మార్పే అన్నింటికన్నా ముఖ్యం. ఈ నేపథ్యంలో పీసీఓఎస్ అవగాహన మాసం సందర్భంగా ప్రత్యేక కథనం.

'మా అమ్మాయికి పీసీఓడీ ఉందండీ' – రుతుక్రమం సక్రమంగా రాని అమ్మాయిలను తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకురాగానే డాక్టర్‌తో చెప్పే తొలి మాట ఇదే. ఇప్పుడీ ధోరణి రోజురోజుకీ ఎక్కువవుతోంది. ఆధునిక జీవనశైలి ఆజ్యం పోస్తున్నప్పటికీ ఇది కొత్త సమస్యేమీ కాదు. అమెరికా వైద్యులు ఎఫ్.స్టెయిన్, ఎల్.లెవెంథాల్ 1935లోనే దీన్ని వర్ణించారు. అవాంఛిత రోమాలు గలవారికి రుతుక్రమం సరిగా రాకపోవటం, గర్భం ధరించకపోవటం వంటి సమస్యలు తలెత్తుతున్నట్టు గుర్తించారు. వీరిలో అండాశయాలు లావుగా, బుడిపెలు బుడిపెలుగా ఉంటున్నట్టు.. వాటిని కత్తిరిస్తే సమస్యలు తగ్గుతున్నట్టూ గమనించారు. అప్పట్లో దీన్ని స్టెయిన్ లెవెంథాల్ సిండ్రోమ్ అనేవారు. తర్వాత పాలీసిస్టిక్ ఓవరీ డిసీజ్ (పీసీఓడీ) అని పిలుచుకోవటం మొదలెట్టారు. అయితే ఇందులో రకరకాల సమస్యలు తలెత్తుతుండటం వల్ల ఒక రుగ్మతగా.. పాలీసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్‌గా పరిగణిస్తున్నారు. ఇది సంక్లిష్టమైంది. సరైన చికిత్స తీసుకోకపోతే తీవ్ర సమస్యలకూ దారితీస్తుంది. శారీరకంగానే కాదు, మానసికంగానూ ఇబ్బంది పెడుతుంది. అవాంఛిత రోమాలు, ఊబకాయం, సంతానలేమి వంటివి ఆందోళన, కుంగుబాటుకూ దారితీస్తాయి.

**అండం విడుదల కాకపోవటం (అనావ్యులేషన్)**

నెలసరి సమయానికి కాకపోవటం, ఒకోసారి అసలే రాకపోవటం వల్ల పరిపక్వమైన అండాలు విడుదల కావు. దీంతో సంతానం కలగటంలో ఇబ్బందులు ఎదురవుతాయి.

సమస్యలను బట్టి లక్షణాలు

అవటానికి పీసీఓఎస్ అండాశయాలకు సంబంధించిందే అయినా శరీరమంతా ప్రభావం చూపుతుంది. ఇందులో ప్రధానంగా మూడు రకాల సమస్యలు తలెత్తుతుంటాయి. వీటిని బట్టి లక్షణాలు కనిపిస్తుంటాయి.

**మగ హార్మోన్లు పెరగటం (హైపర్‌ఆండ్రోజెనీమియా)**

టెస్టోస్టిరాన్ వంటి మగ హార్మోన్లు పెరగటం అవాంఛిత రోమాలకు దారితీస్తుంది. మీసం, గడ్డం, ఛాతీ భాగాల్లో వెంట్రుకలు మొలుస్తుంటాయి. ముఖం జిడ్డుగా మారి మొటిమలూ పుట్టుకొస్తాయి. కొందరికి తల మీద వెంట్రుకలు పలుచగా అవ్వచ్చు కూడా. మగ హార్మోన్లు పెరగటంతో ఆకలీ పెరుగుతుంది. దీంతో ఎక్కువెక్కువ తింటారు. బరువూ పెరుగుతుంది. పొట్టలోని అవయవాల చుట్టూరా కొవ్వు పేరుకోవటమూ మొదలవుతుంది. దీన్నుంచి పుట్టుకొచ్చే కొవ్వు ఆమ్లాలు కాలేయం పనితీరునూ దెబ్బతీస్తాయి. ఇన్సులిన్ సామర్థ్యమూ తగ్గుతుంది. కణాలు ఇన్సులిన్‌కు స్పందించకపోవటం (ఇన్సులిన్ నిరోధకత) వల్ల గ్లూకోజు కణాల్లోకి సరిగా వెళ్లదు. ఫలితంగా రక్తంలో గ్లూకోజు మోతాదులు పెరిగి, మధుమేహానికీ దారితీస్తుంది. చంకలు, గజ్జల వంటి భాగాల్లో చర్మం నల్లబడుతుంది. మరోవైపు ఇన్సులిన్ సరిపోవటం లేదని పాంక్రియాస్ ఇంకా ఎక్కువగా ఇన్సులిన్‌ను విడుదల చేస్తుంది. ఇది మగ హార్మోన్ల మోతాదులు మరింత పెరిగేలా చేస్తుంది కూడా.

**రుతుక్రమం అస్తవ్యస్తం (ఓలిగోమెనారియా)**

నెలసరి సక్రమంగా రావటంలో ఈస్ట్రోజన్ పాత్ర కీలకం. ఇది ఈస్ట్రియాల్, ఈస్ట్రడియాల్, ఈస్ట్రోన్ అని మూడు రూపాల్లో ఉంటుంది. ఇవి ఒక దాన్నుంచి మరో రూపంలోకి మారగలవు కూడా. గర్భిణులు మినహా మిగతావారిలో ఈస్ట్రడియాల్ ఉంటుంది. ఇది అండాశయాల నుంచే కాకుండా అడ్రినల్ గ్రంథి నుంచీ ఉత్పత్తి అవుతుంది. ఒంట్లోని కొవ్వు నుంచి ఈస్ట్రోన్ తయారవుతుంది. ఇది ఎక్కువైతే రుతుక్రమం రూపంలో బయటకు వచ్చే గర్భాశయం లోపలి పొర మందంగా ఏర్పడుతుంది. దీనికి రక్తసరఫరా సరిపోక కొద్దికొద్దిగా కొన్ని రోజుల పాటు బయటకు వస్తుంది. అందువల్ల వీరికి రెండు, మూడు నెలలకు గానీ బహిష్టు రాదు. వచ్చినా కొద్దిగానే రావొచ్చు. కొందరికి ఉన్నట్టుండి పెద్దమొత్తంలో రుతుస్రావం కావొచ్చు. కాలేయం పనితీరు దెబ్బతినటమూ దీనికి కారణం కావొచ్చు. కాలేయం నుంచి ఉత్పత్తయ్యే ఎస్‌హెచ్‌బీజీ అనే గ్లైకోప్రొటీన్ లైంగిక హార్మోన్లకు అంటుకొని, రక్తంలో వాటి మోతాదులను నియంత్రిస్తుంది. పీసీఓఎస్‌లో ఈ ప్రొటీన్ తగ్గటం వల్ల ఈస్ట్రోజన్ ఎక్కువగా విడుదలవుతుంది. దీంతో గర్భాశయం లోపలి పొర దెబ్బతిని రెండు, మూడు నెలలకోసారి రుతుక్రమం వస్తుంది. కొన్నిసార్లు అదీ రాదు.

**మెదడు-అండాశయ సంబంధం అస్తవ్యస్తంతో**

పీసీఓఎస్‌లో మెదడు, అండాశయాల్లో ఏర్పడే హార్మోన్లు.. వీటి మధ్య సంబంధాలు కీలకపాత్ర పోషిస్తాయి. సాధారణంగా మెదడులోని హైపోథలమస్ నుంచి విడుదలయ్యే గొనడోట్రోఫిన్ రిలీజింగ్ హార్మోన్ పీయూషగ్రంథిని ప్రేరేపించి, ఫాలికల్ స్టిమ్యులేటింగ్ హార్మోన్ ఉత్పత్తయ్యేలా చేస్తుంది. ఇది అండాశయాలను ఉత్తేజితం చేయటం వల్ల ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్ హార్మోన్లు తయారవుతాయి. ఈస్ట్రోజన్ ఒక స్థాయికి చేరుకోగానే పీయూషగ్రంథి ల్యూటినైజింగ్ హార్మోన్‌ను ఉత్పత్తి చేసి, అండం విడుదలను ప్రేరేపిస్తుంది. వీటి మధ్య (హెచ్‌పీఓ యాక్సిస్) సంబంధం అస్తవ్యస్తం కావటమే తిత్తులకు దారితీస్తుంది. ఈస్ట్రోజన్ మరీ ఎక్కువగా ఉత్పత్తి అయితే హార్మోన్ల సమాచార వ్యవస్థ కుంటుపడుతుంది. ల్యూటినైజింగ్ హార్మోన్ పెరగటం వల్ల టెస్టోస్టిరాన్ వంటి మగ హార్మోన్ల మోతాదులూ ఎక్కువవుతాయి. ఇవి అండాశయాల్లో అండాలు పరిపక్వం, విడుదల కావటాన్ని అడ్డుకుంటాయి. ఈ పరిపక్వం కాని అండాలతో అండాశయాలు పెద్దగా అవుతాయి. అవి బుడిపెలు బుడిపెలుగా.. తిత్తుల మాదిరిగా కనిపిస్తాయి.

**ఎందుకొస్తుంది?**

అండాశయ తిత్తులు రావటానికి కచ్చితమైన కారణమేంటన్నది తెలియదు. ఇందులో జన్యువులు పాలు పంచుకుంటున్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి. తల్లికి ఉంటే బిడ్డకు రావొచ్చు. అక్కకు ఉంటే చెల్లికి రావొచ్చు. అయితే కేవలం జన్యువులే కారణం కాదు. జంక్‌ఫుడ్ ఎక్కువగా తినటం, వ్యాయామం చేయకపోవటం శారీరక శ్రమ తగ్గటం, ఊబకాయం, మానసిక ఒత్తిడి పెరగటం, స్మార్ట్‌ఫోన్ల వాడకం, బయటి తిండి తినటం వంటి ఇతర అంశాలు తోడైనప్పుడే (ఎపీజెనటిక్) సమస్యకు దారితీస్తుంది. వీటిల్లో అన్నింటికన్నా ముఖ్యమైంది ఊబకాయమే. త్వరగా రజస్వల అయ్యే అమ్మాయిలకూ పీసీఓఎస్ వచ్చే అవకాశం ఎక్కువ.

తల్లికి పీసీఓఎస్ ఉంటే దాని ప్రభావం పుట్టే మగపిల్లల మీదా పడుతోందని ఇప్పుడిప్పుడే గుర్తిస్తున్నారు. వీరిలో ముందస్తు మధుమేహం, బొజ్జ వంటి వాటితో ముడిపడిన జీవక్రియ రుగ్మతకు కారణమిదేనని భావిస్తున్నారు.

**నిర్ధారణ ఇలా**

చాలావరకూ లక్షణాలను బట్టే తిత్తుల సమస్యను అంచనా వేస్తారు. రక్త పరీక్షలతో హార్మోన్లు, గ్లూకోజు మోతాదులు గుర్తిస్తారు. అయితే థైరాయిడ్ జబ్బు, ప్రొలాక్టిన్ హార్మోన్ పెరగటం, అండాశయాల్లో మగ హార్మోన్లను ఉత్పత్తి చేసే కణితులు సైతం నీటితిత్తులకు దారితీయొచ్చు. అందువల్ల ఇవి ఉన్నాయేమో చూడటం ముఖ్యం. ఇవేవీ లేకపోతే పీసీఓఎస్‌గా నిర్ధారిస్తారు. అల్ట్రాసౌండ్ స్కాన్‌లో సమస్య స్పష్టంగా బయటపడుతుంది.

**18 ఏళ్లు దాటాకే:** అమ్మాయిలు రజస్వల అయ్యాక 18 ఏళ్లు వచ్చేంతవరకూ పీసీఓఎస్ సమస్య ఉందని చెప్పటం సరికాదు. హైపోథలమస్–పిట్యుటరీ–ఓవరీ యాక్సిస్ పరిపక్వం కావటానికి కొన్నేళ్లు పడుతుంది. పైగా రుతుక్రమం ఆరంభమయ్యే సమయంలోనే ఎదుగుదల వేగంగా సాగుతుంది. ఇందుకు ఇన్సులిన్ నిరోధకత తప్పనిసరి. వీరికి అండం సరిగా విడుదల కాదు కూడా. అందువల్ల స్కాన్ పరీక్షలో తిత్తులు కనిపించినా 14, 15 ఏళ్ల పిల్లలకు సమస్య ఉందని చెప్పకూడదు. దీన్ని మల్టీ సిస్టిక్ ఓవరీస్‌గానే భావించాలి. ఇది జబ్బు కాదు.

**చికిత్స- సమస్యలను బట్టి**

పీసీఓఎస్‌లో ఆయా ఇబ్బందులు, సమస్యలను బట్టి చికిత్స ఆధారపడి ఉంటుంది. కాస్త చిన్నవయసు వారికైతే నెలసరి సక్రమంగా రావటానికి హార్మోన్ మాత్రలు అవసరమవుతాయి. గర్భసంచి లోపలి పొర మందమైతే కొన్నిసార్లు క్యాన్సర్‌కూ దారితీయొచ్చు. అందువల్ల ప్రతి నెలా బహిష్టు వచ్చేలా హార్మోన్లు ఇవ్వటం చాలా ముఖ్యం. కానీ మనదగ్గర హార్మోన్ మాత్రలతో దుష్ప్రభావాలు వస్తాయేమో, మున్ముందు పిల్లలు పుట్టరేమోనని కొందరు భయపడుతుంటారు. ఇది నిజం కాదు. నెల నెలా రుతుక్రమం వచ్చేలా చూసుకుంటే అండాలు చెడిపోకుండా చూసుకోవచ్చు. లేకపోతే అండాలు లోపలే పాడవుతూ వస్తాయి. దీంతో అండాశయ, గర్భసంచి క్యాన్సర్ల ముప్పు పెరుగుతుంది. కొందరికి మగ హార్మోన్ల ప్రభావాన్ని నిలువరించే మందులు అవసరమవుతాయి. ఇవి కొత్త రోమాలు మొలవకుండా నిలువరిస్తాయి. కాకపోతే అంతకుముందున్నవి అలాగే ఉంటాయి. అందువల్ల చర్మ నిపుణులను సంప్రదించి ఎలక్ట్రాలసిస్ వంటి ప్రక్రియలు చేయించుకోవాలి. మధుమేహం, అధిక రక్తపోటు వంటి సమస్యలుంటే వాటికి చికిత్స అవసరమవుతుంది.

# వర్షాలు పడుతున్నాయి.. జ్వరాలు, జలుబు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటీ



వర్షాకాలం వచ్చేసింది. ఇప్పుడిప్పుడే చిన్న జల్లులు కాస్తా.. వర్షాలుగా మారుతున్నారు. ఈ కాలంలో రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. వాతావరణంలో మార్పులు కూడా రావచ్చు. ఫ్లూ, దగ్గు, జలుబు లాంటి ఇతర వైరల్ ఇన్‌ఫెక్షన్లు రాకుండా వర్షాకాలంలో అదనపు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. వాటిని నివారించేందుకు చిట్కాలు కూడా చాలానే ఉన్నాయి. వైరల్ ఇన్ఫెక్షన్లు, గొంతునొప్పి, దగ్గు, జలుబు మినహా దాదాపు ప్రతిదీ రుతుపవనాల్లో ఆహ్లాదకరంగా ఉంటుంది. వేడి, తాజా అనుభూతి నుంచి ఉపశమనంతో పాటు, రుతుపవనాలు ఈ వ్యాధులకు కారణమయ్యే చాలా సూక్ష్మజీవులను కూడా తీసుకువస్తాయి. వైరల్ జ్వరం అంటువ్యాధి, జ్వరం, సాధారణ ఫ్లూ, కడుపు సమస్యలు, స్వైన్ ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్లకు ఈ కాలం మరింత దోహదం చేస్తుంది. వైరల్ ఇన్ఫెక్షన్ అత్యంత సాధారణ లక్షణం జ్వరం. జ్వరం అనేది సాధారణంగా మీ శరీరం ఒక రకమైన బ్యాక్టీరియా లేదా వైరల్ ఇన్ఫెక్షన్‌తో పోరాడటానికి ప్రయత్నిస్తున్నదనే సంకేతం. ఈ వర్షాకాలంలో వైరల్ ఇన్ఫెక్షన్‌లను అరికట్టడంలో సహాయపడే కొన్ని ప్రభావవంతమైన చిట్కాలేంటో ఇప్పుడు చూద్దాం.

**1. పరిశుభ్రత**

సరైన పరిశుభ్రత పాటించడం వల్ల వర్షాకాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు. భోజనానికి ముందు, తర్వాత, తుమ్ములు, దగ్గు, పెంపుడు జంతువులు, తోట పని, వాష్‌రూమ్‌ని ఉపయోగించడం లాంటి పనులు చేయడం సాధారణమైన విషయమే. కాబట్టి తినే ముందు, తర్వాత మీ చేతులను కడుక్కోవడం మర్చిపోకండి. అలాగే, బ్యాక్టీరియా వ్యాప్తి చెందకుండా ఉండటానికి మీరు మీ గాయాలు కాకుండా చూసుకోండి.

**2. ఇంట్లో వండిన ఆహారాన్ని తినండి**

మీరు తినే ఆహారమే,, మీకు వైరస్‌లు, ఇన్‌ఫెక్షన్‌లను కలిగిస్తుందన్న విషయం మర్చిపోకండి. వర్షాకాలంలో మీ రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని తినడం మంచిది. ఈ కాలంలో బయటి ఆహారాన్ని తినడం మానుకోండి. ఇది చాలా సూక్ష్మక్రిములు సంతానోత్పత్తి చేయడంతో అపరిశుభ్ర వాతావరణంలో ఉండిపోయే అవకాశం ఉంది. వర్షాకాలంలో కట్ చేసిన పండ్లు, కూరగాయలను తినకుండా ఉండాలని కూడా సలహా ఇస్తారు.

**3. హైడ్రేటెడ్ గా ఉండండి**

మిమ్మల్ని మీరు బాగా హైడ్రేటెడ్ గా ఉంచుకోవడం అనేది మెరుగైన ఆరోగ్యానికి ఉత్తమ చిట్కా. ఇది ఎల్లప్పుడూ మీకు అనుకూలంగా పని చేస్తుంది. ఇది మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతే కాకుండా ఇది వ్యాధులు రాకుండా చేస్తుంది, బరువు తగ్గడానికి సహాయం చేయడంతో పాటు, హైడ్రేటెడ్ గా ఉండడం వల్ల జెర్మ్స్, ఇన్ఫెక్షన్‌లతో పోరాడడంలో సహాయపడుతుంది.

**4. బాగా నిద్రపోండి**

ఆరోగ్యకరమైన రోగనిరోధక శక్తికి మంచి రాత్రి నిద్ర ముఖ్యం. నిద్రను కోల్పోవడం లేదా రోజుకు ఆరు గంటల కంటే తక్కువ నిద్రపోవడం వల్ల నిద్ర లేమికి దారి తీయవచ్చు. తద్వారా మీరు అలసిపోయినట్లు, అలసటతో ఉంటారు. ఇది మీ శరీరాన్ని బలహీనంగా చేస్తుంది. అంటువ్యాధులు, వైరల్ ఫీవర్‌ను అంటుకునే అవకాశం కూడా చాలా ఉంటుంది.

**5. కలుషితమైన నీటికి దూరంగా ఉండండి**

హైడ్రేటెడ్‌గా ఉండటం ఎంత ముఖ్యమో, నీరు స్వచ్ఛంగా, శుభ్రంగా ఉండేలా చూసుకోవడం కూడా చాలా ముఖ్యం.

**6. వంట చేయడానికి ముందు పండ్లు, కూరగాయలను కడగాలి**

సీజన్‌తో సంబంధం లేకుండా ఇది ఎప్పుడూ పాటించాల్సిన ఒక ముఖ్యమైన చిట్కా. వంట చేయడానికి ముందు, కూరగాయలు, పండ్లను బాగా కడగాలి. పండ్లు, కూరగాయలు మీ దగ్గరకు వచ్చే కన్నా ముందు, అవి దుమ్ము, ధూళి, హానికరమైన బ్యాక్టీరియాకు గురవుతాయి. ఇవి వైరల్ జ్వరం, ఇన్ఫెక్షన్‌లను కలిగిస్తాయి.

**7. జలుబు లేదా జ్వరంతో బాధపడుతున్నప్పుడు పంచుకోవడం మానుకోండి**

పైన చెప్పినట్లుగా, వైరల్ జ్వరం అంటువ్యాధి. మీరు ఇప్పటికే ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నట్లయితే లేదా జలుబు లేదా దగ్గుతో బాధపడుతుంటే, మీ ఆహారం, పానీయాలను ఎవరితోనూ పంచుకోవద్దు. వ్యాధి సోకిన వ్యక్తి నుంచి ఆరోగ్యకరమైన వ్యక్తిగా మారడానికి కొన్ని సూక్ష్మక్రిములు మాత్రమే అవసరం.

**8. నివారణ కంటే నివారణ ఉత్తమం**

వర్షాకాలంలో మిమ్మల్ని మీరు రక్షించుకోండి. వేడి సూప్‌లు, పులియబెట్టిన ఆహారాలు, ఎండిన పండ్లు, గింజలు, ఆకు పచ్చని కూరగాయలు వంటి కొన్ని రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాలతో మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోండి. ఫ్లూ వ్యాక్సిన్‌ని పొందండి. మీ చుట్టూ ఉన్న ఇతరులను కూడా అదే విధంగా చేయమని ప్రోత్సహించండి.

# బరువు తగ్గాలి... లేకపోతే ఎన్ని సమస్యలో!

**200 కోట్లకు చేరువలో అధికబరువుతో బాధపడుతున్న వారి సంఖ్య**

**650 మిలియన్ల మంది ఊబకాయులే!**

**హార్ట్ డిసీజ్ లు, క్యాన్సర్లకు అధికబరువుతో లింకు**


**ఊబకాయులను వెంటాడే మధుమేహం!**



ఒబేసిటీ... అదే స్థూలకాయం! ప్రపంచవ్యాప్తంగా అనేకమందిని వేధిస్తున్న సమస్య. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) గణాంకాల ప్రకారం 2016 నాటికి ప్రపంచంలో 1.9 బిలియన్ల మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. 2021 గణాంకాల ప్రకారం వారిలో 650 మిలియన్ల మంది ఊబకాయులేనట. 18 అంతకంటే ఎక్కువ వయసున్న వారిలో అధికబరువు, ఊబకాయంతో బాధపడుతున్నవారిని పరిగణనలోకి తీసుకుని డబ్ల్యూహెచ్‌ఓ ఈ నివేదిక రూపొందించింది. ఊబకాయం నివారణ, ఊబకాయులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆరోగ్య సంస్థ తాజాగా కార్యాచరణ రూపొందింది. బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) 30 పాయింట్లు దాటితే వారిని ఊబకాయులుగా పరిగణిస్తారు. బీఎంఐ 25 పాయింట్ల నుంచి 30 పాయింట్ల మధ్య ఉంటే వారిని అధిక బరువుతో బాధపడుతున్నవారిగా భావిస్తారు. ఒబేసిటి బాధితులు బయటకు కనిపించని జబ్బుల బారినపడే ముప్పు అధికం అని డబ్ల్యూహెచ్‌ఓ పేర్కొంది. ఊబకాయం వల్ల శరీరంలోని అవయవాలు, కీలక వ్యవస్థలు ప్రభావితం అవుతాయి. ముఖ్యంగా, గుండెను ఇది బాగా దెబ్బతీస్తుందట. 2012లో చోటు చేసుకున్న హృద్రోగ, స్ట్రోక్ మరణాల్లో అత్యధికులు ఒబేసిటీతో బాధపడుతున్నవారేనని వెల్లడైంది. అధిక బీఎంఐ కలిగివున్న వారిలో కార్డియోవాస్కులార్ వ్యాధులు గుట్టుచప్పుడు కాకుండా పెరిగిపోతున్నట్టు గుర్తించారు. అంతేకాదు, ఈ ఒబేసిటీ రక్తంలో చక్కెర స్థాయులను కూడా ప్రభావితం చేస్తుంది. ఇది జీవక్రియలను అస్తవ్యస్తం చేయడం వల్ల మధుమేహం బారినపడే అవకాశాలు అత్యధికంగా ఉంటాయి. నడుం చుట్టూ ఉండే అదనపు కొవ్వు కారణంగా శరీరం ఇన్సులిన్ కు స్పందించే సామర్థ్యాన్ని కోల్పోతుంది. దాంతో కొవ్వులను, కార్బోహైడ్రేట్లను ప్రాసెస్ చేసే శక్తి తగ్గిపోతుంది. తద్వారా రక్తంలో చక్కెర స్థాయులు పెరిగిపోతాయి.

అంతేకాదు, అధిక బరువు, ఊబకాయం వల్ల శరీరంలోని ఎముకలు, కీళ్లపై అధిక భారం పడుతుంది. ఒబేసిటీ ఉన్నవారు ఆస్టియో ఆర్థ్రయిటిస్ బారినపడే అవకాశాలు ఎక్కువ. ముఖ్యంగా, ఒబేసిటీ వల్ల అనేక శరీర భాగాల్లో క్యాన్సర్ కారక కణజాలం పెరుగుతుంది. ఐసోఫేగస్, పేంక్రియాస్, పెద్ద పేగు, పురీషనాళం, రొమ్ము, కిడ్నీ, గాల్ బ్లాడర్, గర్భకోశ క్యాన్సర్లకు ఒబేసిటీకి సంబంధం ఉన్నట్టు అనేక పరిశోధనల్లో వెల్లడైంది. అటు, మహిళల్లో గర్భధారణ, ప్రసవం తదితర అంశాలను కూడా ఊబకాయం ప్రభావితం చేస్తుంది. గర్భం నిలవకపోవడం, గర్భవతుల్లో కనిపించే మధుమేహం, ప్రీఎక్లాంప్సియా వంటి దుష్పరిణామాలు కలుగుతాయి. అధికబరువు, ఒబేసిటీ బాధితులు శ్వాస సంబంధ సమస్యలతోనూ బాధపడుతుంటారు. వీరిలో పేరుకుపోయిన కొవ్వులు హృదయ కుహరం సరళతను తగ్గిస్తాయి. ఊపిరితిత్తులకు అనుసంధానమైన శ్వాసనాళాలను కుచించుకుపోయేలా చేస్తాయి. ఊబకాయం తగ్గించుకోవడానికి సరైన ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం సులువైన మార్గాలు. చక్కెర, కొవ్వు ఉంటే ఆహారం పరిమితంగా తీసుకోవాల్సి ఉంటుంది. పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, శుద్ధి చేయని ఆహార పదార్థాలు, ప్యాకేజ్డ్ ఫుడ్ కు దూరంగా ఉండాలి.

# అనుష్క బయటకొచ్చేది డిసెంబర్లోనా!



ఘాటీ - సినిమా చేసినా? ఆ సినిమా ప్రచారంలో అనుష్క పాల్గొనలేదు. అందుకు కారణాలేంటి? అంటే రకరకాలు తెరపైకి వచ్చాయి. కానీ నిర్మాతలు మాత్రం అనుష్కతో ముందే ప్రచార పరంగా పాల్గొనదు అనే విషయాన్ని తను ముందే చెప్పిందని...ఆ విషయంలో తనకు అన్ని రకాలుగా సహకరించినట్లు తెలిపారు. కానీ ఓ లేడీ ఓరియేంటెడ్ సినిమా చేసి అనుష్క ప్రచారంలో పాల్గొనలేదు? ఏంటి? అన్న దానిపై ఎవరి సందేహాలు వారివి. సహజంగా ఓ పెద్ద నటి ప్రచారంలో పాల్గొనకపోతే పాజిటివిటీ కంటే నెగివిటీనే ఎక్కువ స్ప్రెడ్ అవుతుంది.

**పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఆ చిత్రం:**
ఈ అంశంపై సోషల్ మీడియా సహా మెయిన్ స్ట్రీమ్ మీడియాలోనూ పెద్ద ఎత్తున చర్చ జరిగింది. అనుష్క మీడియా కంట పడకుండా తప్పించుకుని తిరుగుతందా? అన్న సందేహాలు వ్యక్తమయ్యాయి. ఇదంతా గతం. మరి స్వీటీ మళ్లీ బయటకు వచ్చేది ఎప్పుడు? అంటే డిసెంబర్ లో అందుకు అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుతం అనుష్క మలయాళంలో కథనార్ - చిత్రంలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయింద.ఇ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. రిలీజ్ తేదీ ఇంకా వెల్లడించలేదు.

**మాలీవుడ్ ప్రేక్షకుల ముందు కొస్తుం దా:**
ఇదే ఏడాది రిలీజ్ అవుతుందా? వచ్చే ఏడాది రిలీజ్ అవుతుందా? అన్న దానిపై సందేహాలున్నాయి. కానీ మాలీవుడ్ మీడియాలో డిసెంబర్లో రిలీజ్ ఉంటుందనే వార్త వైరల్ అవుతోంది. ఈ నేపథ్యంలో ఆ సినిమా ప్రచారంలో అనుష్క భాగమవుతుందా? %-%ఘాటీ%-% తరహాలో స్కిప్ కొడుతుందా? అన్న సందేహాలు లేకపోలేదు. కానీ మాలీవుడ్ లో అనుష్క తప్పక బయటకు రావాల్సిన సమయం ఇది. %-%కథనార్%-% అనుష్క మాలీవుడ్ డెబ్యూ. పైగా పాన్ ఇండియా రిలీజ్కు. ఆరంభ చిత్రం ప్రచారంలోనే అనుష్క మీడియా కంట పడలేదంటే? అక్కడా నెగిటివిటీ తప్పదు.

**అక్కడ అనుష్క నిర్ణయం ఎలా:**
హీరోయిన్ లేని ప్రచారాన్ని మాలీవుడ్ ప్రేక్షకులు అంగీకరించరు. పరిశ్రమ పరంగానూ మాలీవుడ్ చిన్నది. తమిళ, తెలుగు భాషల్లోనూ మార్కెట్ చేయాలంటే? అనుష్క ప్రచారం చేస్తే రీచ్ ఎక్కువగా ఉంటుంది. ప్రేక్షకులకు సులభంగా కనెక్ట్ అవుతుంది. ఇందులో హీరోగా నటిస్తోంది జయసూర్య. అతడి మాలీవుడ్ వరకే పరిమితం. ప్రభుదేవా మరో హీరోగా నటిస్తున్నా? స్టార్ హీరో కాదు. ఈ రెండు కోణాల్లో చూస్తే అనుష్క ప్రచారం సినిమాకు కోట్ల రూపాయల పబ్లిసిటీని అందించినట్లే. మాలీవుడ్ లోనూ తనను తాను వ్యక్తిగతంగా ప్రమెట్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. మరి మేకర్స్ అనుష్క విషయంలో ఎలా ముందుకెళ్తారు? అన్నది చూడాలి.



## మెరిసే సిల్వర్ గ్లామ్‌లో సోఫీ చౌదరి అబ్బురపరిచింది

# డెబ్యూతోనే స్టార్ హీరో వారసుడు ఓ సంచలనం!



బాలీవుడ్ స్టార్ షారుక్ ఖాన్ కుమారుడు ఆర్యన్ ఖాన్ %-%బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్%-% తో డైరెక్టర్ గా పరిచయమైన సంగతి తెలిసిందే. ఇటీవలే ఆ వెబ్ సిరీస్ తొలి ఎపిసోడ్ నెట్ ఫ్లిక్స్ లో విడుదలైంది. మొదటి ఎపిసోడ్ కి నాట్ బ్యాడ్ అనే రివ్యూ వచ్చేసింది. మేకింగ్ పరంగా పర్వాలేదనిపించాడు. ఫిల్మ్ స్కూల్స్ లో నేర్చుకున్న అనుభవంతో ఆర్యన్ ఖాన్ బాగానే డీల్ చేసాడు. భవిష్యత్ లో మంచి డైరెక్టర్ అవుతాడు? అన్న నమ్మకం బాలీవుడ్ కి కలుగుతోంది. షారుక్ ఖాన్ నమ్మకం కూడా బలపడింది. తనయుడు క్రియేటివ్ రంగంలో రాణిస్తాడా? లేదా? అన్న సందేహం రిలీజ్ ముందు వరకూ షారుక్ లో కనిపించేది. హీరోగా ఎంట్రీ ఇవ్వకుండా అనవసరంగా రిస్క్ తీసుకుంటున్నాడా? అన్న ఆందోళనలో షారుక్ లో కనిపించేది. కానీ తొలి ఎపిసోడ్ తో గుర్తింపు రావడంతో షారుక్ రిలాక్స్ అవుతున్నాడు. ఇదంతా పక్కన బెడితే? తొలి సీజన్ తోనే ఆర్యన్ ఖాన్ అన్ని మాధ్యమాల్లోనూ హాట్ టాపిక్ గా మారాడు. సాధారణంగా ఇంతటి హైప్ ఎవరికీ రాదు. కానీ ఆర్యన్ ఖాన్ కి సాధ్యమైంది? అంటే అందుకు ప్రత్యేక కారణం ఎవరో చెప్పాల్సిన పనిలేదు. అతడే సమీర్ వాఖండే. డ్రగ్స్ కేసులో ఆర్యన్ ఖాన్ మాజీ నార్కోటెక్స్ అధికారి సమీర్ వాఖండే చేతుల్లోనే పట్టుబడిన సంగతి తెలిసిందే. ఈ సీజన్ రిలీజ్ అయిన అనంతరం సమీర్ తనని...న్యాయ వ్యవస్థని టార్గెట్ చేసి సీరిస్ రూపొందించడని చేసిన ఆరోపణలు దేశ వ్యాప్తంగా ఎంతో సంచలనమైందో తెలిసిందే. ఈ ఒక్క ఘటనతో %-%బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్%-% దేశ వ్యాప్తంగా సంచలనంగా మారింది. సిరీస్ లో ఏముందో చూడాలి? అన్న ఆసక్తి అందరిలో మొదలైంది.సాధారణంగా తెలుగు ఆడియన్స్ ఇలాంటి సిరీస్ ల పట్ల పెద్దగా ఆసక్తి చూపించరు. కానీ సీన్ లోకి సమీర్ వాఖండే రావడంతో? అతడి గురించి ఆర్యన్ ఖాన్ ఏం చెప్పాడో చూద్దాం అన్న ఆసక్తి మొదలైంది. ఆర్యన్ ఖాన్ సిరీస్ గురించి చేసిన ప్రచారం కంటే సమీర్ వాఖండే కోర్టులో కేసులు వేయడంతోనే కావాల్సినంత పబ్లిసిటీ దక్కింది. సోషల్ మీడియాలో ఆర్యన్ ఖాన్ వర్సెస్ సమీర్ వాఖండే పేరిట ప్రత్యేక కథనాలు వైరల్ అవుతున్నాయి. డెబ్యూతోనే ఆర్యన్ ఖాన్ ఈ రేంజ్ లో సంచలనమవు తాడని తాను కూడా ఊహించి ఉండదు. సినిమా అయినా..సిరీస్ అయినా వివాదాస్పదమైతే? పబ్లిసిటీ కోసం పెద్దగా ఖర్చు చేయాల్సిన పనిలేదు. జనాల్లోకి ఆ వివాదమే తీసుకెళ్లిపోతుందని మరోసారి రుజువైంది.



## లేక్ కోమో వద్ద ఆమ్నా షరీఫ్



## ఎరుపు చీరలో శ్రద్ధా కపూర్ కిల్లర్ లుక్స్

బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్ ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండి తన కొత్త లుక్స్‌తో అభిమానులను ఆకట్టుకుంటూ ఉంటుంది. లేటెస్ట్ గా ఎరుపు రంగు చీరలో ఆమె షేర్ చేసిన ఫోటోలు ట్రెండింగ్‌లో ఉన్నాయి. సింపుల్ జువెలరీ, లైట్ మేకప్, క్లాసీ హేర్ స్టైల్‌తో ఆమె గ్లామర్ గర్ల్ గా మెరిసింది. ఎరుపు రంగు చీరలో ఆమె కిల్లర్ లుక్స్ ప్రత్యేకంగా ఆకట్టుకోవడం ఫోటోలకు మరింత లైఫ్ ఇచ్చింది.

శ్రద్ధా కెరీర్ విషయానికి వస్తే, రొమాంటిక్ సినిమాల నుంచి యాక్షన్ ఎంటర్టైనర్స్ వరకు విభిన్న పాత్రల్లో ఆమె తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఆషికీ 2తో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న ఆమె, ఆ తర్వాత ఏబీసీడి 2, హాఫ్ గర్ల్‌ఫ్రెండ్, సాహో వంటి చిత్రాల్లో నటించింది. ముఖ్యంగా ప్రాభాస్ సరసన వచ్చిన సాహోలో ఆమె పాత్ర తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువ చేసింది. ఆమధ్య వచ్చిన తూ ఝూటీ మైన్ మక్కార్లో కూడా శ్రద్ధా ఎనర్జిటిక్ యాక్టింగ్‌తో బాగానే ఆకట్టుకుంది. రన్‌బీర్ కపూర్‌తో చేసిన ఆ సినిమా మ్యూజికల్ ఎంటర్టైనర్‌గా మంచి హిట్టయింది. ఇక హారర్ మూవీ స్త్రీ2తో మరో బిగ్ హిట్ అందుకుంది. ప్రస్తుతం ఆమె చేతిలో కొన్ని లేడి ఓరియెంటెడ్ ప్రాజెక్టులు ఉన్నాయని బాలీవుడ్ వర్గాల సమాచారం.

ఈ క్రమంలో ఆమె కొత్త లుక్స్, ఫొటోషూట్లు ఫ్యాన్స్‌ను బాగా కనెక్ట్ చేస్తున్నాయి. సోషల్ మీడియాలో శ్రద్ధా షేర్ చేసిన ఈ ఎరుపు చీర ఫొటోలు అభిమానుల నుంచి భారీ రెస్పాన్స్ అందుకుంటున్నాయి. క్వీన్ ఆఫ్ బ్యూటీ అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. రెండు గంటల్లోనే లక్షల లైక్స్ రావడం చూస్తే ఆమె క్రేజ్ ఎంత ఉందో అర్థమవుతుంది. ప్రతి ఫొటోలోనూ గ్లామర్ ను మిక్స్ చేస్తూ ముందుకు సాగుతున్న ఆమె, రాబోయే ప్రాజెక్ట్స్‌తో మరోసారి ప్రేక్షకులను తన వైపు తిప్పుకునే అవకాశం ఉంది.